RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 360 శుక్రవారం 01 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

## న్యాయమూర్తికి కృతజ్ఞతలు



- చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.
- సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

- మిగతా 2 లో

## విద్యుత్ రంగంలో సంస్కరణలకు

# సీఎం ఆదేశాలు

- కొత్త డిస్కమ్ ఏర్పాటు చేయండి: సీఎం రేవంత్ రెడ్డి
- కొత్తగా ఒక ప్రత్యేక డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ)ను ఏర్పాటు చేయాలని
- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాశ్వత ఉచిత విద్యుత్ పథకాలను తీసుకురావాలని సూచించారు.
- సచివాలయం కోసం శాఖతో సమన్వయం చేసుకుని సోలార్ పెడ్లతో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ఆదేశించారు.



హైదరాబాద్ : రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలను సమర్థంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ రంగాన్ని పునఃవ్యవస్థీకరించేందుకు అవసరమైన సంస్కరణలను చేపట్టాలని, ఇందులో భాగంగా కొత్తగా ఒక ప్రత్యేక డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ)ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా జూబ్లీహిల్స్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడే డిస్కమ్ పరిధిలో వ్యవసాయ విద్యుత్, ఉచిత గృహ విద్యుత్ (200 యూనిట్ల వరకు), ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాశ్వత ఉచిత విద్యుత్ పథకాలను తీసుకురావాలని సూచించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఒకే యూనిట్‌గా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఈ డిస్కమ్ ఏర్పాటుతో ప్రస్తుతం ఉన్న డిస్కమ్‌ల పనితీరు మెరుగవుతుందని,జాతీయ రేటింగ్స్‌లో ముందుకు వస్తామని సీఎం తెలిపారు. ఆర్థిక భద్రత

- మిగతా 2 లో

## ఆ భూములను తిరిగి స్వాధీనం



**ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ**

**వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు.**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూములపై ఆక్రమణలను తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ, మరియు ఆర్ఆర్ శాఖల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు.

### రైతులతో కలిసి వరి నాట్లు వేసిన విద్యార్థులు

ఈ భూములను కంచెలతో రక్షించి, వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. భూముల రక్షణలో ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను పరిష్కరించడానికి నీటిపారుదల శాఖ

- మిగతా 2 లో

# ట్రంప్ వ్యాఖ్యల్ని సమర్థించిన రాహుల్..!

- దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ట్రంప్ వ్యాఖ్యలతో కేంద్రం ఇరుకునపడింది.
- రెండు దేశాలూ మరింత దిగజారడం ఖాయమంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కేంద్రానికి మరింత షాకిచ్చాయి.
- పార్లమెంట్లో ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై చర్చ కోరిన రాహుల్..



భారత్ ను ఉద్దేశించి డెడ్ ఎకానమీ అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ట్రంప్ వ్యాఖ్యలతో కేంద్రం ఇరుకునపడింది. ఓవైపు భారతీయ వస్తువులపై 25 శాతం పన్నులు విధించడంతో పాటు అదనంగా జరిమానాలు కూడా విధిస్తున్నట్లు చేసిన ప్రకటనతో కేంద్రానికి షాక్ తగిలింది. అనంతరం రష్యా ఆయుధాలు, చమురు కొంటున్న భారత్ ను ఉద్దేశించి ఈ రెండు దేశాలవి చచ్చిన ఆర్థిక వ్యవస్థలని, తన తాజా నిర్ణయంతో ఈ రెండు దేశాలూ మరింత దిగజారడం ఖాయమంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కేంద్రానికి మరింత షాకిచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలపై

- మిగతా 2 లో

## భారత ప్రయోజనాలు కాపాడేందుకు

# అన్ని చర్యలు తీసుకుంటాం

- అమెరికా సుంకాలపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వివరణ
- "భారత్‌లోని నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులైన శ్రామిక శక్తి దేశ ఆవిష్కరణ, పోటీతత్వాన్ని నడిపిస్తోంది



ఢిల్లి : భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అమెరికా సుంకాలు విధించడంపై పార్లమెంట్‌లో వివరణ ఇస్తూ, ఆ దేశం విధించిన సుంకాల పర్యవసానాలను పరిశీలిస్తు న్నామని చెప్పారు. అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని, భారత్ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలు, చిన్న పరిశ్రమ, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు

- మిగతా 2 లో

## సీఎం చంద్రబాబుతో కలిసి సింగపూర్‌లో పర్యటించిన మంత్రి లోకేశ్



**పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపడంలో విజయవంతమైన మంత్రి**

**ఆంధ్రప్రదేశ్ అనుకూలతలను తెలియజేయడంలో సఫలం**

అమరావతి :రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. నాలుగురోజుల పర్యటన ముగించుకొని గురువారం ఉదయం రాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేశ్‌కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. - మిగతా 2 లో

## జగన్ పర్యటనలో తొక్కిసలాట

# కానిస్టేబుల్ కు గాయాలు

- నెల్లూరు జైలులో కాకాణి గోవర్ధన్‌రెడ్డితో జగన్ ములాఖత్
- జగన్ పర్యటన సందర్భంగా హల్?చల్ చేసిన ఆ పార్టీ శ్రేణులు
- తొక్కిసలాటలో కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలు



అమరావతి: వైఎస్సార్సీపీ అధినేత జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు హల్?చల్ చేశారు. పోలీసుల ఆంక్షలు ఉల్లంఘించారు. హెలికాప్టర్‌లో నెల్లూరుకు చేరుకున్న జగన్ నేరుగా సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. జైల్లోకి ముగ్గురుకి మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. కాకాణితో ములాఖత్ ముగిసిన తరువాత నెల్లూరు నగరంలోని

- మిగతా 2 లో

## అమరావతి బ్యూటిఫికేషన్‌పై సీఎం ఫోకస్..

# అధికారులకు కీలక ఆదేశాలు

- ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టింది.
- విశాఖలో జరిగే సమ్మిట్‌లో పాల్గొనాలని సింగపూర్ ప్రతినిధులకు విజ్ఞప్తి
- గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.




అమరావతి : ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పెట్టుబడులు కోసం విదేశాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి రావాలని పలు కంపెనీలను ఆహ్వానించారు. ఇటీవల సింగపూర్ కు వెళ్లిన ఆయన అక్కడి జరిగిన అభివృద్ధిని పరిశీలించారు. ఈ మేరకు తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అక్కడి ప్రతినిధులను కోరారు. విశాఖలో జరిగే సమ్మిట్‌లో పాల్గొనాలని సింగపూర్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి వచ్చిన సీఎం చంద్రబాబు.. తాజాగా పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధితో సమీక్ష నిర్వహించారు.

- మిగతా 2 లో

# సంపాదకీయం

## రైతుకు తోడై నిలిచిన పరిశోధన

ఋతుపవనాల ఎగుళ్ళు దిగుళ్ళు, ఉష్ణ మండల ప్రాంతపు సముద్ర తలాల ఉష్ణోగ్రతలూ, తత్కారణంగా జరిగే ఉష్ణ సంవహన ప్రక్రియలకు సంబంధించి నాలుగున్నర దశాబ్దాల క్రితం తన పరిశోధనతో భారతదేశపు వ్యవసాయాన్ని, పంటలనూ, దేశ ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేసిన ప్రొ. సులోచనా గాడ్గిల్ 81 సంవత్సరాల వయసులో ఈ జూలై 24న బెంగళూరులో కన్నుమూశారు. ఆమె పరిశోధనల్లో స్థూలంగా గణిత, భౌతిక శాస్త్రాలుబీ వాతావరణ, సముద్ర శాస్త్రాలుబీ వ్యవసాయం, ఆర్థిక శాస్త్రం మొదలైన విభాగాలు కలగలిశాయి. భారత ఋతుపవనాల గురించి అమోఘంగా కృషి చేసి, మూడు వందల ఏళ్ళుగా మనకు ఉన్న అవగాహనను విస్తృతం చేసిన ప్రపంచ స్థాయి శాస్త్రవేత్త డా. సులోచనా గాడ్గిల్. భారత స్వాతంత్ర్యోద్యమంలోనే కాదు, మహిళా విమోచనా కార్యక్రమాలలో కూడా ఒకటిన్నర శతాబ్దం చరిత్ర ఉన్న పూణె నగరంలో సులోచన 1944 జూన్ 7న వేశ్వంత్ పాథక్, ఇందుమతి దంపతులకు జన్మించారు. వీరికి కలిగిన నలుగురు ఆడపిల్లల్లో ఈమె మూడవ సంతానం. ఈమె తాత వైద్యుడిగా సేవలందిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న వ్యక్తి. కనుక వాళ్ళింటికి ఎప్పుడూ ఆయన మిత్రులైన పోరాట యోధులు వస్తూ వెడుతూ ఉండేవారు. తండ్రి అల్లోపతిలో ఎం.డి. పట్టాతో పాటు ఆయుర్వేద, –యోగ విధానాలలో పూర్తిగా అవగాహన ఉన్న వైద్యులు. తల్లి మరాఠీ సాహిత్యరంగంలో ప్రముఖులు. పూణెలో ప్రాథమిక విద్య తర్వాత ఆమె హైస్కూల్ విద్య కోసం ఏపీ లోని మదనపల్లి దగ్గర ఉన్న ఋషి ర్యాలీలో చేరారు.మార్కులు, ర్యాంకులతో సంబంధం లేకుండా ఇష్టమైన అంశాన్ని, ఇష్టమైన రీతిలో చదివే అవకాశం తనకు అక్కడ లభించిందనిబీ అదే దృష్టి తన చదువును, జీవితాన్ని తీర్చిదిద్దిందని ఆమె చెప్పేవారు. పూణెలోని ఫెర్గ్యూసన్ కాలేజీలో కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్‌తో బీఎస్సీ చేసిన తర్వాతబీ పూణె విశ్వవిద్యాలయం నుంచి అప్లైడ్ మ్యాథమెటిక్స్‌లో ఎంఎస్సీ 1965 లో పూర్తి చేశారు. ఒకసారి బోర్ కొట్టే క్లాసు ఎగ్గొట్టడానికి కిటికీలోంచి దూకుతున్న సులోచన రెండేళ్లు సీనియరైన మాధవ్ గాడ్గిల్ దృష్టిని ఆకర్షించారు. సులోచన ఎమ్మెస్సీ చదివే సమయంలో మాధవ్ గాడ్గిల్‌తో ఆమె పెళ్ళి జరిగింది. ఆ తర్వాత ఇద్దరూ ఫెలోషిప్ మీద హార్వర్డు యూనివర్సిటీలో చేరారు. పక్షులు, సీతాకోకచిలుకలు, ఏనుగులు, మేఘాలు, నక్షత్రాలు, తోకచుక్కలు పరిశీలించడం తన హాబీ అని చెప్పుకునే సులోచనా గాడ్గిల్ ప్రకృతి ప్రపంచం మీద ఆసక్తి కలిగి హార్వర్డ్ యూనివర్సిటీలో 'ఫిజికల్ ఓషనోగ్రఫీ' అంశాన్ని ఎంచుకున్నారు. తనకు ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ లలో లోతైన అవగాహన ఉందనీబీ అదే సమయంలో తన భర్త మాధవ్‌కు మ్యాథమెటికల్ ఎకాలజీ, ఎవల్యూషనరీ బయాలజీ ఆసక్తికరమైన విషయాలు కావడం వల్ల తన అధ్యయనం హాయిగా సాగిందనీ ఆమె చెప్పేవారు. ప్రొఫెసర్ ఎ.ఆర్. రాబిన్‌సన్ వద్ద ఫిజికల్ ఉష్ణోగ్రఫీ పూర్తి చేసిన తర్వాతబీ అక్కడే ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొ. జూల్స్ చర్నీ వద్ద 'ప్లానిటరీ ఫ్లూయిడ్ డైనమిక్స్'లో పీహెచ్డీ పూర్తి చేశారు. తర్వాత ఋతుపవనాల మీద ఆసక్తి కలిగి చర్నీ వద్దనే ఎమ్ఐటీలో పోస్ట్–డాక్టోరల్ రీసెర్చ్ ముగించారు. అమెరికాలో ఆరేళ్ల పాటు మూడు విలక్షణమైన విభాగాలను శోధించి భర్తతో కలిసి 1971లో భారతదేశం తిరిగి వచ్చారు. అప్పటికి ఆమె ఋతుపవనాల తీరుతెన్నుల గురించి పట్టు సాధించడంతో వాతావరణంలో మార్పులను విశ్లేషించే రీతిలో పరిశోధన చేపట్టడానికి సాహసం చేశారు. ఈ పరిశోధన కొనసాగింపుగా పంటలకొచ్చే తెగుళ్లు, రోగాలు, కరువు పరిస్థితులు వంటివి ముందుగా వివరించే రీతిలో దేశానికి దోహదపడ్డారు. 1971లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత సులోచనా గాడ్గిల్ సీఎస్ఐఆర్ పూల్ ఆఫీసర్‌గా పూణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రోపికల్ మెటీరాలజీలో ఓ రెండేళ్ల పాటు పనిచేయడంతో వాతావరణానికి సంబంధించి నిష్ణాతులైన ఆర్.అనంతకృష్ణన్, డి.ఆర్. శిక్కా లతో పరిశోధన చేసే అవకాశం కలిగింది. 1973లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ డైరెక్టర్‌గా ప్రముఖ అంతరిక్ష విజ్ఞానవేత్త సతీష్ ధావన్ ఫ్లూయెడ్ డైనమిక్స్‌లో ఋతుపవనాల గురించి పరిశోధన చేయాలని సెంటర్ ఫర్ థియరిటికల్ స్టడీస్ విభాగాన్ని ప్రారంభించి, సులోచనా గాడ్గిల్‌ను ఆహ్వానించి, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తీసుకున్నారు. అదే సమయంలో అదే విభాగంలో మ్యాథమెటికల్ ఎకాలజీకి సంబంధించి మాధవ్ గాడ్గిల్ కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవకాశం పొందారు. క్రమంగా ఈ విభాగమే 'సెంటర్ ఫర్ అట్మాస్ఫియరిక్ అండ్ ఓషనిక్ సైన్సెస్'గా మారి ఇక్కడ విశేషమైన పరిశోధనలు జరిగాయి. ఉష్ణమండల సముద్రాల పైన ఉండే మేఘమాలికల వర్షస్వభావం అనేది ఆయా సముద్రతలాల ఉష్ణోగ్రతల మీద ఆధారపడి ఉంటుంది. ఈ ఉష్ణోగ్రత 28డిగ్రీల సెల్సియస్ ఉన్నప్పుడు అత్యధిక వర్షపాతం పడే అవకాశం ఉందని సులోచనా గాడ్గిల్ బృందం చేసిన పరిశోధనలలో తేలింది. నేరుగా జన సామాన్యంతో, దేశ ఆర్థిక భద్రతతో ముడిపడిన పరిశోధనాంశం కనుక ఆమె సదా రైతులతో ముచ్చటిస్తూ క్షేత్రస్థాయి నివేదికలను అధ్యయనం చేసేవారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో కర్ణాటక రాష్ట్రం లోని పావగడ ప్రాంతపు రైతుల నుంచి తెగుళ్లు, చీడపీడల గురించి సమాచారం అందుకొని పరిశోధన కొనసాగించడం విశేషం. 2016లో భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేస్తూ 'ఏ ఆర్థిక శాస్త్రవేత్తా సాధించని రీతిలో సులోచనా గాడ్గిల్ విజయం సాధించార'ని పేర్కొన్నది. గత ఐదు దశాబ్దాలలో మనదేశపు జీడీపీలో వ్యవసాయం పాత్ర తగ్గినాబీ కరువు ప్రభావం మాత్రం అలాగే రెండు నుంచి ఐదు శాతంగా దాదాపు స్థిరంగా ఉందని ఈమె పరిశోధన తేల్చింది. సులోచన భర్త మాధవ్ గాడ్గిల్ జీవావరణ శాస్త్రవేత్త మాత్రమే కాకుండా రచయితగా, కాలమిస్ట్‌గా కూడా ప్రఖ్యాతులు. పశ్చిమ కనుమల జీవావరణాన్ని అధ్యయనం చేయడానికి 2010లో ఏర్పరిచిన గాడ్గిల్ కమిషన్‌తో సుప్రసిద్ధులు. సులోచనా గాడ్గిల్ కూతురు జర్నలిస్టుగా ఉంటూ స్పానిష్ భాషను బోధిస్తుంటారు. కుమారుడు సిద్ధార్థ గాడ్గిల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో గణిత శాస్త్రవేత్తగా పరిశోధనలు చేస్తున్నారు. విద్యా సంస్కార సంపద పుష్కలంగా ఉన్న నేపథ్యం నుంచి వచ్చిన సులోచనా గాడ్గిల్ ఋతుపవనాల గురించి విశేషమైన పరిశోధన చేసిన ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా కలకాలం గుర్తుండిపోతారు.

# జగన్ పర్యటనలో తొక్కిసలాట - కానిస్టేబుల్‌కు గాయాలు

మొదటి పేజి తరువాయి



మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికి వెళ్లారు. అయితే కార్యకర్తలను పోలీసులు అనుమతించట్లేదని నెల్లూరు ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి బైఠాయించారు. దీంతో పోలీసులు, వైఎస్సార్సీపీ శ్రేణుల మధ్య తోపులాట జరగ్గా, పోలీసులు లాఠీలతో కార్యకర్తలను చెదరగొట్టారు. ప్రసన్న నివాసం వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్దఎత్తున గుమిగూడటంతో కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జగన్ పర్యటనకు పోలీసు ఆంక్షలు ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా జన సమీకరణ చేశారు. వేదాయపాలెం, కరెంట్ ఆఫీస్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో భారీగా జనం గుమికూడారు.

### నెల్లూరులో రెచ్చిపోయిన వైఎస్సార్సీపీ శ్రేణులు - ఆంక్షలు ఉల్లంఘించి హల్?చల్

ఎక్కడికక్కడ పోలీసుల తనిఖీలు : ఇప్పటికే పల్నాడు జిల్లా రెంటపాళ్ల, ప్రకాశం జిల్లా పొదిలి, అనంతపురం జిల్లా రాప్తాడు, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనల్లో వైఎస్సార్సీపీ శ్రేణులు ఆంక్షలను ధిక్కరించిన నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. జగన్ పర్యటనకు ఇన్‌ఛార్జి ఎస్పీ దామోదర్ ఆంక్షలతో కూడిన అనుమతినిచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హెలిప్యాడ్ వద్ద 10 మంది, జైలు దగ్గర ములాఖత్‌కు ముగ్గురు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటి దగ్గర 100 మందికి మించి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అయినా కార్యాకర్తలను భారీగా తరలించేందుకు వైఎస్సార్సీపీ నేతలు విశ్వప్రయత్నం చేశారు. ఎక్కడికక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించి కార్యకర్తలను నిలువరించారు. నిబంధనల్ని ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టారు. జగన్ పర్యటనలో తొక్కిసలాట : నెల్లూరులో మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో తొక్కిసలాట జరిగింది. జగన్ నగరంలోకి ప్రవేశం నుంచే కార్యకర్తలను రెచ్చగొడుతూ వెనకనే రావాలని కాన్వాయ్ నుంచి పిలవడంతో కార్యకర్తలు పరుగులు తీశారు. పోలీసులు వారిస్తున్నా జగన్ మాత్రం రండి రండి అని పిలవడం తోపులాటకు దారి తీసింది. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న ఇంటికి చేరే రోడ్డుపై బారికేడ్లు లాగి పరుగులు తీయడంతో అనేకమంది కింద పడి పోయారు. పోలీసులను సైతం లాగి పడేశారు. ఈ సందర్భంలో కావలి స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ మాలకొండయ్య పైన వైఎస్సార్సీపీ కార్యకర్తలు పడటంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. చెయ్యి విరిగిపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పరామర్శల పేరిట బలప్రదర్శనలు : జగన్ పరామర్శల పేరిట బలప్రదర్శనలు చేస్తున్నారని హోం మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పరామర్శలకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదన్నారు. పర్యటనలపై వైఎస్సార్సీపీ సరైన సమాచారం ఇవ్వట్లేదన్నారు. సమాచారం ఇస్తే దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జగన్ కారు కింద వృద్ధుడు పడితే తొక్కించుకుంటూ వెళ్లారని గుర్తు చేశారు. నేడు మహిళ గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి ఇంటికి వెళ్లి జగన్ పరామర్శిస్తున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయాక బల ప్రదర్శన : అయితే ఐదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఏ కార్యక్రమమైనా పరదాల మాటున చక్కబెట్టిన జగన్, అధికారం కోల్పోయాక బల ప్రదర్శనల కోసం అవకాశాలను సృష్టించుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. పోలీసుల ఆంక్షలను పట్టించుకోకపోవడం, భారీగా జనాన్ని తరలించి ఉనికి చాటుకోవడం ఆయనకు పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల పర్యటనల్లో అలజడులకు అజ్యం పోసిన జగన్, నేడు నెల్లూరులోనూ అదే విధానాన్ని పునరావృతం చేశారు. మళ్లీ అదే పునరావృతం చేసిన జగన్ : జగన్ పర్యటన అంటేనే అధికారులు, స్థానికులు హడలిపోతున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించిన జగన్ ఆంక్షలను ధిక్కరించారు. నేడు నెల్లూరు పర్యటనలోనూ అదే పునరావృతం చేశారు. జైలుకెళ్లి కాకాణిని కలిసిన జగన్, తర్వాత సుజాతనగర్‌లోని ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. ఈ మార్గంలో రాజరాజేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో 2 రోజులుగా పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతున్నాయి. జగన్‌మోహన్ రెడ్డి పర్యటనకు భారీగా జనాన్ని సమీకరిస్తే ఈ ప్రాంతంలో ఇబ్బందులు తప్పవని భక్తులు ఆందోళన చెందుతున్నారు. పక్కనే ప్రభుత్వ సర్వజనాసుపత్రి ఉంది. నిత్యం రోగులు, అత్యవసర చికిత్స కోసం క్షతగాత్రులు వస్తుంటారు. ట్రాఫిక్ పెరిగితే వారికీ ఇబ్బందులు తప్పవు.

# సీఎం చంద్రబాబుతో కలిసి సింగపూర్‌లో పర్యటించిన మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలకు ఎదురైన చేదు అనుభవాన్ని చెరిపేసి వారిలో నమ్మకాన్ని నింపేందుకు మంత్రి చేసిన ప్రయత్నం సఫలీకృతమైంది. కనీవినీ ఎరుగనిరీతిలో సింగపూర్ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల నుంచి లభించిన స్పందన ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను ఇనుమడింపజేసింది. నాలుగురోజుల పర్యటనలో సీఎంతో కొన్ని, విడిగా మరికొన్ని కార్యక్రమాల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో వన్ టు వన్ చర్చలు 19, జీ టు జీ (గవర్నమెంటు టు గవర్నమెంట్) సమావేశాలు 6, 4 రౌండ్ టేబుల్ సమావేశాలు, 4 సైట్ విజిట్లు, రోడ్ షో/డయాస్పోరా ఈవెంట్స్ 2 కలిపి మొత్తం 35 కార్యక్రమాలకు లోకేశ్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో సింగపూర్ వెళ్లిన బృందానికి సామాన్య తెలుగు ప్రవాస భారతీయుడి మొదలు... ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగ రత్నం వరకు అపూర్వ స్వాగతం లభించింది. ఈనెల 27వ తేదీన తొలిరోజు ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యాన నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేశ్



చేసిన ప్రసంగం సింగపూర్ ఎన్ఆర్ఐలలో స్ఫూర్తినింపింది. ఏపీ బ్రాండ్ ను ప్రమోట్ చేయడంలో ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని రగిల్చింది. నాలుగు రోజుల పర్యటనలో ఎయిర్ బస్, ఎవర్ వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రో సాఫ్ట్, మురాటా ఇంజనీరింగ్, కెరియర్, ఇన్ఫినియన్, ఐవీపీ సెమి, క్యాపిటా ల్యాండ్, ఎబీమ్ కన్సల్టింగ్, డీటీడీఎస్ వంటి గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ ఫలవంతమైన చర్చలు జరిపారు. ఏపీలో పరిశ్రమల స్థాపను నెలకొన్న అనుకూలతలు, అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అందజేస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆలోచింపజేశాయి. ఏపీలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను లోకేశ్ ద్వారా ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమ సంస్థల ఉన్నతస్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని మాట ఇచ్చారు. ఒకసారి ఎంఓయూపై సంతకం చేశాక అనుమతుల నుంచి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు ఆయా సంస్థల పూర్తి బాధ్యత తమదేనంటూ రెండోరోజు ఏపీ–సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో మంత్రి ఇచ్చిన భరోసా పరిశ్రమదారులను ఆకర్షించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమెరికా, దావోస్ పర్యటనల తర్వాత సింగపూర్‌లో మంత్రి లోకేశ్ చేసిన పెట్టుబడుల యాత్ర విజయవంతమై పారిశ్రామికవేత్తల్లో విశ్వాసాన్ని నింపింది.

# ఆ భూములను తిరిగి స్వాధీనం

మొదటి పేజి తరువాయి

కోసం ప్రత్యేక జీపీని నియమించాలని అడ్వొకేట్ జనరల్‌ను కోరారు.హైదరాబాద్‌లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మరియు టీజీఈఆర్ఎల్ (తెలంగాణ గ్రౌండ్‌వాటర్ అండ్ ఇరిగేషన్ రీసెర్చ్ లాబొరేటరీ) సమీపంలోని గండిపేట, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో 426.30 ఎకరాల భూమిలో 131.31 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని మంత్రి తెలిపారు. ఇందులో 81.26 ఎకరాలు ఐటీఐఆర్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్) పరిధిలోనివి కోర్టు వివాదంలో ఉండగా.. మిగిలిన 50.13 ఎకరాలు నేరుగా ఆక్రమణకు గురయ్యాయన్నారు.

### ప్రారంభమైన జనహిత పాదయాత్ర

ఈ ఆక్రమణలకు సంబంధించి 20 కేసులు జిల్లా కోర్టులో, 2 కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి వెల్లడించారు. ఈ విలువైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి నీటిపారుదల, హైడ్రా, రెవెన్యూ, మరియు ఆర్%డ%ఆర్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూములు, భవనాలు, క్వార్టర్స్ యొక్క పూర్తి జాబితాను తయారు చేయాలని కూడా సూచించారు. అక్రమంగా ఆక్రమించిన నీటిపారుదల శాఖ రెసిడెన్షియల్ క్వార్టర్స్‌ను వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని, దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

### జెన్నిఫర్ లార్సన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

నీటిపారుదల కాలువలు, నీటిపారుదల ప్రాజెక్టుల పక్కన ఉన్న భూములపై సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశాన్ని అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయం గత కేబినెట్ సమావేశంలో చర్చించబడిందని, ఇలాంటి ప్రాజెక్టుల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను రాష్ట్రంలోని పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఉపయోగించవచ్చని కేబినెట్ అభిప్రాయపడిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్, ఆర్%డ%ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్సీ అఫ్జల్ హుస్సేన్, ఈఎన్సీ అడ్మిన్ రమేష్ బాబు, వాలంతరి డైరెక్టర్ జనరల్ అనిత, హైడ్రా ఎస్పీ అశోక్ హాజరయ్యారు.

# భారత ప్రయోజనాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం


మొదటి పేజి తరువాయి

తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల ప్రకటనలపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోందని వెల్లడించారు. ఎగుమతిదారులు, పరిశ్రమలతో సహా అందరి వాటాదారులతో మంత్రిత్వ శాఖ నిమగ్నమై పరిస్థితిని అంచనా వేసిన తర్వాత అభిప్రాయాన్ని తీసుకుంటుందని పీయూష్ గోయల్ చెప్పారు. "మన సంస్కరణలు, మన రైతులు, లు, వ్యవస్థాపకుల కృషి కారణంగా మనం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుంచి టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదిగాం. కొన్ని సంవత్సరాలలో మనం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారతామని కూడా విస్తృతంగా అంచనా వేసింది" అని మంత్రి తెలిపారు. నేడు అంతర్జాతీయ సంస్థలు, ఆర్థికవేత్తలు భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రకాశవంతమైన ప్రదేశంగా చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ వృద్ధిలో భారతదేశం దాదాపు 16 శాతం వాటాను కలిగి ఉందని ఆయన అన్నారు. మేక్ ఇన్ ఇండియా చొరవ ద్వారా గత దశాబ్దంలో, భారతదేశం ప్రపంచ తయారీ కేంద్రంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని కేంద్రమంత్రి తెలిపారు. "భారత్?లోని నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులైన శ్రామిక శక్తి దేశ ఆవిష్కరణ, పోటీతత్వాన్ని నడిపిస్తోంది. గత 11 సంవత్సరాలుగా మా ఎగుమతులు క్రమంగా పెరిగాయి. రక్షణాత్మక ప్రపంచంలో , ఆస్ట్రేలియా దేశాలతో భారత్? పరస్పరం ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది" అని వెల్లడించారు. తాము ఇతర దేశాలతో కూడా ఇలాంటి వాణిజ్య ఒప్పందాలకు కట్టుబడి ఉన్నామని గోయల్ తెలిపారు. రైతుల సంక్షేమం, భారత వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి, ఆహార భద్రతను నిర్ధరించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. గోయల్?ది నాన్ స్టేట్మెంట్: కాంగ్రెస్ మరోవైపు, అమెరికా సుంకాల ప్రకటనపై పీయూష్ గోయల్ వ్యాఖ్యలను కాంగ్రెస్ తప్పుపట్టింది. పార్లమెంట్ ఉభయ సభల్లో అధ్యక్షుడు ట్రంప్, అమెరికా సుంకాల అంశంపై పీయూష్ గోయల్ నాన్–స్టేట్మెంట్ చేశారని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ విమర్శించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంలో వైఫల్యం, సుంకాలు విధించడం సహా నిజమైన సమస్యలను ప్రస్తావించలేదని అన్నారు. భారతీయ వ్యాపారుల ఆందోళనలు, మనోభావాలను పరిష్కరించలేదని చెప్పారు.

# ట్రంప్ వ్యాఖ్యల్ని సమర్థించిన రాహుల్..!

స్పందించిన విపక్ష నేత రాహుల్ గాంధీ.. అవి అక్షరాలా నిజమని వ్యాఖ్యానించారు. పార్లమెంట్లో ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై చర్చ కోరిన రాహుల్.. దీనికి కేంద్రం అంగీకరించకపోవడంతో బయటికి వచ్చి ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ట్రంప్ వ్యాఖ్యలు అక్షరాలా నిజమని, ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తప్ప అందరికీ ఈ విషయం తెలుసని రాహుల్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వాస్తవం చెప్పినందుకు తనకు సంతోషంగా ఉందని, బీజేపీ ప్రధాని నరేంద్రమోడీ మిత్రుడు అదానీ కోసం ఆర్థిక వ్యవస్థను నిండా ముంచేసిందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ వ్యాఖ్యల్ని సొంత పార్టీ కాంగ్రెస్ ఎంపీలే తప్పుబట్టారు. పార్టీ అసంతృప్త ఎంపీ శశిథరూర్ తో పాటు మరో ఎంపీ రాజీవ్ శుక్లా సైతం భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ చేసిన వ్యాఖ్యల్ని తప్పుబట్టారు. భారత్–అమెరికా చర్చలు సవాలుతో కూడుకున్నవని, మనం అనేక దేశాలతో చర్చలు జరుపుతున్నామని శశిథరూర్ తెలిపారు. అమెరికా మాత్రమే చర్చలు జరపడం లేదన్నారు. ఈయూతో కూడా చర్చలు జరుపుతున్నామన్నారు. బ్రిటన్ తో ఇప్పటికే ఒప్పందం చేసుకున్నామని, ఇతర దేశాలతో కూడా మాట్లాడుతున్నామని గుర్తుచేశారు. అమెరికాలో మనం పోటీ పడలేకపోతే, అమెరికా బయట మన మార్కెట్లను వైవిధ్యపర్చాల్సి రావచ్చన్నారు. అమెరికా డిమాండ్లు అసమంజసంగా ఉంటే మనం వేరే చోటికి వెళ్లాలన్నారు. అదే భారతదేశం యొక్క బలం అన్నారు.

## అమరావతి బ్యూటిఫికేషన్‌పై సీఎం ఫోకస్.. అధికారులకు కీలక ఆదేశాలు




రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్ , గ్రీన్ –బ్లూ మాస్టర్ ప్లాన్ పై చంద్రబాబు చర్చించారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ప్లాంటేషన్ పైనా అధికారులతో సీఎం చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు అమరావతిలో బయోడైవర్సిటీ ఉండేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

# న్యాయమూర్తికి కృతజ్ఞతలు

సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

### లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు

కష్టకాలంలో మాకు అండగా నిలిచిన లీగల్ టీమ్స్, బీఆర్ఎస్ సైనికులకు ధన్యవాదాలు. నేను అర్థం చేసుకున్నట్లుగా, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మాకు మూడు నెలల సమయం ఉంది. పనిలోకి వెళదాం బాయ్స్! అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సత్యమేవ జయతే.. జై కేసీఆర్! జై తెలంగాణ! అని కేటీఆర్ నినదించారు.

## విద్యుత్ రంగంలో సంస్కరణలకు సీఎం ఆదేశాలు



పెంచేందుకు సంస్కరణలు అనివార్యమని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థలపై ఉన్న భారీ రుణ భారాన్ని తగ్గించేందుకు తక్కువ వడ్డీ రుణాల ద్వారా రీస్ట్రక్చర్ చేయాలని సూచించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల కలెక్టర్లు వీటి కోసం తగిన భవనాలను గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా సచివాలయం కోసం శాఖతో సమన్వయం చేసుకుని సోలార్ షెడ్లతో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో 'ఇందిర సోలార్ గిరి జల వికాసం' పథకాన్ని విస్తరించాలని, వచ్చే మూడు సంవత్సరాల్లో 2.10 లక్షల మంది ఎస్టీ రైతులకు ప్రయోజనం చేకూర్చేలా 6 లక్షల ఎకరాల్లో సౌర పంపుసెట్లు అందించాలని సీఎం ఆదేశించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 01 - 08 - 2025

## రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే,ఐపీఎస్




**వేములవాడ,జూలై 31 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్ ) :** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని గురువారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే,ఐపీఎస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజన్న సన్నిధిలోకి రాగానే ఆలయ అర్చకులు,వేద పండితులు ఎస్పీకి వేదమంత్రాలతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించారు.ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని ఎస్పీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన బార్ అసోసియేషన్ కార్యవర్గం

– పలు సమస్యలపై వినతి

– సానుకూలంగా స్పందించిన ఆది శ్రీనివాస్



**వేములవాడ,జూలై 31 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్ ) :** వేములవాడ కోర్టులో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గుండ రవి అధ్యక్షతన న్యాయవాదులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసు ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుండ రవి మాట్లాడుతూ వేములవాడ కోర్టు బిల్డింగ్ పైన మొదటి అంతస్తు నిర్మాణం పనులకు నిధులు మంజూరు కావడం జరిగిందని, దానికి సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణం చేపట్టాలని,అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మంజూరు,కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టు పరిధిలో కలపాలని తదితర పలు సమస్యలపై వినతి పత్రంలో కోరగా ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.అనంతరం శాలువాతో ప్రభుత్వ విప్ ను కార్యవర్గం సన్మానించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి,న్యాయవాదులు గుజ్జే మనోహర్,కనికరపు శ్రీనివాస్,కనపర్తి రాజశేఖర్ ఉన్నారు.

## అభిమానం చాటుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు





**కోనరావుపేట,జూలై 31 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్ ) :–** ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి కడప పెట్టుకుంటున్న శుభ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో కలసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి–లావణ్య దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఇల్లు మంజూరి అయిందని, చాలా సంవత్సరాల ఎదురు చూపుల తర్వాత సొంత ఇంటి కల నెరవేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఇల్లు నిర్మాణ దశలో ఉండి ప్రస్తుతం ఇళ్లు కడప పెట్టుకున్న సందర్భంగా పూజా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.ప్రజా ప్రభుత్వంలో తమకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ లో జరగనున్న నిరసనలకు సంపూర్ణ మద్దతు

బిసి రిజర్వేషన్ల సాధనకు వేలాదిగా పాల్గొన్ని విజయవంతం చేస్తాం

–ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యార్థి విద్యావంతుల ఐక్యవేదిక



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి విద్యావంతుల జేఏసీ పేర్కొంది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు దేవరకొండ సైదులు, కిరణ్ కుమార్, సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. రిజర్వేషన్ల సాధనకు చివరి అడుగులు వేస్తున్న వేళ తామంతా ప్రభుత్వానికి అండగా ఉండాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఢిల్లీలో ఈనెల 5 6 7 తేదీలలో జరగనున్న వివిధ నిరసన కార్యక్రమాల్లో తాము సైతం పాల్గొంటున్నట్లు చెప్పారు. బీసీల స్థితిగతులను అధ్యయనం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఇక్కడి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తూ ఉండడం హర్షనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను తక్షణమే నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న రాములు, కోల జనార్ధన్, డాక్టర్ శివ ముదిరాజ్, మహేష్ గౌడ్, ప్రశాంత్, యాద నాగేశ్వరరావు లతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

నిరంతరం పర్యవేక్షిస్తున్న కార్యనిర్వహణ అధికారి అన్వర్ అలీ.





**ముధోల్:జూలై 31:తెలంగాణ సేన న్యూస్:** ముధోల్: పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నట్లు గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి అన్వర్ అలీ అన్నారు.ఆయన నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు ఎప్పటికప్పుడు చేయిస్తున్నారు. అవసరమైన చోట బోర్లను మరమ్మత్తు చేసి నీటి సరఫరా సాగేలా చర్యలు తీసుకుం టున్నారు. అదేవిధంగా నీరు లీకేజ్ కాకుండా పైప్ లను సరిచేసి జాగ్రత్తలు పాటిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఫిర్యాదులు అందిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తున్నారు. సిబ్బంది సమన్వయంతో గ్రామ పంచాయతీ తరపున అన్ని రకాల పనులు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారిస్తూ మురికి కాలువలను శుభ్రం చేయడం,చెత్తని సేకరించడం రోజు వారీగా జరుగుతున్నాయి.తమ సిబ్బంది సహకారంతోనే సమయంలోపల సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు.ప్రజలు సైతం తమకు సహకరిస్తున్నారని వెల్లడించారు..

రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి అఖిలపక్ష పర్యటనతో బీసీ బిల్లుల ఆమోదం కోసం సమిష్టి పోరాటంకై - పొలాస నరేందర్ డిమాండ్

– ఆగస్ట్ 5న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా

– బీసీ ఉద్యమానికి గళమెత్తిన రాష్ట్రం

– 42% రిజర్వేషన్లు అమలులో జాప్యం అయితే ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతుంది – బీసీ సంఘాల హెచ్చరిక

– పార్లమెంట్ మౌనం బాధాకరం.. బీసీ బిల్లులపై కేంద్రం పై ఒత్తిడి తేవాలి...



**వేములవాడ,జూలై 31 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్ ) :** బీసీల సాధికారత కోసం అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఢిల్లీలో అఖిలపక్షంతో కలిసి దీక్షలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం మార్చి 17, 2025న ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి పంపిన బిల్ –3, బిల్ –4 ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పరీవ్యూలో పెండింగ్లో ఉన్నాయి. పంచాయతీరాజ్ చట్ట సవరణకు సంబంధించి రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన ఆర్డినెన్స్ను గవర్నర్ ద్వారా పంపినప్పటికీ కేంద్రం ఇంకా ఆమోదం తెలపకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో,ఆగష్టు 5న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ మహాధర్నా నిర్వహించనుంది. అలాగే ఆగష్టు 8న కరీంనగర్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ గర్జన, ఆగష్టు 4 నుండి 7 వరకు హైదరాబాద్లో ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిరాహారదీక్ష జరుగనున్నాయి. ఈ కార్యక్రమాలన్నింటినీ సమన్వయం చేయాలని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా అన్ని పార్టీలతో కలిసి ప్రధాని, రాష్ట్రపతిని కలవాలని, అవసరమైతే బీసీ బిల్లుల ఆమోదం వచ్చే వరకు ఢిల్లీలోనే మకాం వేసేలా నిర్ణయం తీసుకోవాలని నరేందర్ సూచించారు.ఇక రాష్ట్ర హైకోర్టు జూన్ 25న ఇచ్చిన తీర్పు ప్రకారం, ఈ నెల 25లోపు స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్ల ఖరారు, సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహణ అవసరమని స్పష్టం చేసింది. ఈ పరిస్థితిలో బీసీ బిల్లుల ఆమోదంలో జాప్యం కొనసాగితే, కోర్టు ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ సమస్యలో పడవచ్చు. ఇది బీసీ వర్గాల్లో ఆందోళనకు దారి తీస్తోంది.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఇప్పటివరకు బీసీ బిల్లులపై ఎలాంటి చర్చ లేకపోవడం, కేంద్రం ఆర్డినెన్స్లపై మౌనంగా ఉండటం బాధాకరమని నరేందర్ వ్యాఖ్యానించారు. జాప్యం కొనసాగితే బీసీ వర్గాల్లో నిరసనలు ఉవ్వెత్తున ఎగసి పడతాయని హెచ్చరించారు.

## గురుకులాల సమస్యలపై రాజ్యంగా నిర్మాతకు వినతి..

– కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 95 మంది మృతి

– కంచర్ల రవి గౌడ్ ఆవేదన

– గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ సమస్య.విద్యార్థుల నిరసన,ప్రభుత్వంపై ఆగ్రహం



**రాజన్న సిరిసిల్ల,జూలై 31 (తెలంగాణ సేన ప్రతినిధి** – అనీష్ ) : తెలంగాణలోని గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్న ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 95 మంది విద్యార్థులు మరణించారని, ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విద్యార్థులు, నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో, గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు.తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు నాయకత్వంలో గురుకుల వ్యవస్థ ప్రతిష్ఠాత్మకంగా ఉండేదని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ వ్యవస్థ దారుణ స్థితికి చేరుకుందని నిరసనకారులు విమర్శించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలలకు పంపేందుకు భయపడే పరిస్థితి ఏర్పడిందని, విద్యార్థుల గోడు ప్రభుత్వానికి కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు."తరగతి గదుల్లో చదువుకోవాల్సిన విద్యార్థులు నడిరోడ్డుపై నిరసనకు దిగడం బాధాకరం.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం," అని వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాక, "ముఖ్యమంత్రి గారికి కలలో అంబేద్కర్ కనిపించి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించమని బోధించాలని" విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లూరి సాయికిరణ్, ముధం అనిల్ గౌడ్, ఎస్.కె. అప్రోచ్, హరీష్, జోయల్, శివ, రాకేష్, కృష్ణ, వంశీ, రోహిత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ సమక్షంలో 50 మంది మహిళలతో కాంగ్రెస్ పార్టీలో చేరిక...

– వేములవాడ అర్బన్ మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నాగారం కనకవ్వ

– కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ,జూలై 31 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్ ) :** కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని నేడు సాదరంగా ఆహ్వానిస్తున్నాను.నేటి నుండి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వారి బాగోగులు కాంగ్రెస్ పార్టీ చూస్కుంటుంది.ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి.కొత్త పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.ముఖ్యమంత్రి రేవంత్ మహిళలకు 20 వెల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.లోన్ బీమా ప్రమాద బీమా వంటి పథకాలను ప్రవేశ పెట్టారు.బీసీలకు కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగిందని మహిళా తల్లులు చెప్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అన్నీ వర్గాల వారికి అండగా ఉంటుంది.గెలిచిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు,200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ.ప్రజా సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్ పార్టీలో కి రావాలి.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలి.

## నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఆహార భద్రత

–జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**తానూర్: జూలై 31: తెలంగాణ సేన న్యూస్ :** ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ రేషన్ కార్డుల వల్ల పేద ప్రజలందరికీ ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు. తానూర్ మండలానికి గాను 1853 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 2575 రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా నూతన రేషన్ కార్డుల కొరకు గానీ, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు గాను దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డులు పొందిన వారు క్రమం తప్పకుండా తమ కోటా బియ్యాన్ని పొందాలన్నారు. ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని, ప్రజలు వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ సంతోషకరమైన విషయం అని అన్నారు. పేదలకు ప్రతి నెలా బియ్యం అందిస్తున్నందుకు గానూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని అన్నారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, ఇతర అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్



రాజన్న సిరిసిల్ల,జూలై 31 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్ ) : రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా గ్రామైక్య మహిళా సంఘం వారికి ప్రభుత్వం తరుపున జిల్లా అడ్మినిస్ట్రేషన్( కలెక్టరేట్) మంజూరు చేసిన పెట్రోల్ పంపుని ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కేకే మహేందర్

## ప్రభుత్వ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**తానూర్:జూలై 31:తెలంగాణ సేన న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ విభాగాలు, స్టోర్, ఇంజక్షన్ రూమ్, మందుల గదులను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులను, సిబ్బందిని వివిధ అంశాలపై ప్రశ్నించి పలు సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. బాలింతలు, గర్భిణీలకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందుబాటులో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ మహేందర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరేం ఎల్లక్క చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని కొండపర్తికి చెందిన అరెం లచ్చు పటేల్ మేడారం జాతర ట్రస్ట్ చైర్మన్ వారి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యం తో కాలం చెందారు నేడు వారి స్వగృహంలో జరిగిన దశధిన కర్మ కార్యక్రమంలో భాగంగా ఎల్లక్క చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కొత్తగూడ .కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి యాదవ్.గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 01 - 08 - 2025

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అభిషేక కార్యక్రమాలు విజయవంతం చేయాలి

### - జగ్గయ్యగారి శేఖర్

### అమ్మవారికి లక్షపార్చన సాముహిక వాసవి పారాయణం



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శుక్రవారం రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అభిషేక కార్యక్రమం విజయవంతం చేయగలరని నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాస రెండవ శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అభిషేకం, గోపూజ, వాసవి పారాయణం, లక్ష పుష్పార్చన, కుంకుమార్చన, అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడు తుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఆర్య వైశ్య మహా సభ గజ్వేల్ మండల అధ్యక్షులు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్, వాసవి క్లబ్ కోశాధికారి గంగిశెట్టి వెంకటేశం, ఉపాధ్యక్షులు గంగిశెట్టి ఉమేష్, అడ్వైజర్ ప్రశాంత్, బుద్ధ శంకరయ్య, తొడుపునూరి కాశీనాథ్, గందే సంతోష్, బచ్చు రవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేరువతో పింఛన్ మంజూరు



**ముధోల్, జూలై 31 (తెలంగాణ సేన న్యూస్) :** గత పాలకుల పాలనలోన లేక అధికారుల అలసత్వమా మూ డు సంవత్సరాలుగా పింఛన్ కు అర్హులై ఉన్న పింఛన్ పొంద క లబ్ధిదారుని రాపత్ పోసవ్వ కు ఎమ్మెల్యే రామారావు పటే ల్ చొరవతో నేటికీ ఆసరా పొం దింది. మండలంలోని కారేగాం గ్రామానికి చెందిన రాపత్ పోస వ్వ భర్త గత మూడు సంవత్స రాల క్రితం మరణించాడు. దీం తో పింఛన్ కావాలని కార్యాల యాలకు, పాలకులకు విన్నవిం చిన పట్టించుకునే పాపన పోలే దు. ఈ విషయాన్ని కాసారం శ్రీ కాంత్,మాజీ ఉప సర్పంచు లు నారాయణ్ రెడ్డి ,గంగారెడ్డి తె లియజేయడంతో ఎమ్మెల్యే రా మారావు పటేల్ దృష్టికి తీసుకె ళ్లి పింఛన్ ను మంజూరు చే యించారు. గురువారం పిం ఛన్ ను రాపత్ పోసవ్వ కు స్థానిక నాయకులు అం దజేశా రు.ఎమ్మెల్యే రామారావు పటే ల్, నాయకులకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమానికి కృషి

### - ఎమ్మెల్యే రామారావు పటేల్



**ముధోల్,జూలై 31 (తెలంగాణ సేన న్యూస్)** :: ప్రజా సంక్షేమానికి నిరంతరం గా కృషి చేస్తానని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే నివా సంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల ను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులు చేసుకున్న సకా లంలో చెక్కులను పంపిణీ చే సేందుకు అన్ని చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఇప్ప టి వరకు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కళ్యాణ, లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల ను పెండింగ్లో లేకుండా ఎప్పటి కప్పుడు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ తన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మం డల బిజెపి నాయకులు ధర్మపు రి శ్రీనివాస్, అగ్గొల్ల యోగేష్ తో పాటు తదితరులున్నారు

# జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, తెలంగాణ సేన న్యూస్:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ లి మరియు లిటీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లి నేత్రుత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుండి వర్ధన్నపేట్ వరకు నేడు జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి లిమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి లి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు , బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు , మైనారిటీ నాయకులు మరియు కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు.

# బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న నేతి శ్రీనివాస్ పావని దంపతులు

### నేతి శ్రీనివాస్ పావని దంపతుల మనమరాలు శృతి అక్షరాభ్యాసం



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు నేతి శ్రీనివాస్ పావని దంపతుల మనుమరాలు శృతి అక్షరాభ్యాసం బాసరలో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ బాసర సరస్వతి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని,మా కుమారుడు రాజేష్ శ్రీ లేఖ కూతురు శృతి అక్షరాభ్యాసం బాసరలో నిర్వహించటం జరిగిందని మా మనుమరాలు శృతికి ఆశీర్వాదం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో శృతి వాళ్ళ అమ్మమ్మ భాగ్యమ్మ,తాత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# వేలూరి కృష్ణారెడ్డి పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**ములుగు తెలంగాణ సేన ;** ములుగు మండలంలోని కాసిందేవిపేట గ్రామానికి చెందిన వేలూరి మహేందర్రెడ్డి తండ్రి వేలూరి కృష్ణారెడ్డి అనారోగ్యంతో పరమాదించారు. ఈ విషయం తెలియగానే వారి స్వగృహనికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపిటిసి దేవినేని స్వామి రావు, రామ సహయం శ్రీనివాస్ రెడ్డి, పోరిక విజయ్ రామ్ నాయక్, భూక్య మురళి, వేల్పుల సత్యం, రాజా హుస్సేన్, గండి కుమార్, గరిగే రఘు, ఉయ్యాల భద్రయ్య, దూడబోయిన శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మెడుగుల ఐలు, పురుషోత్తం రావు, మహమ్మద్ లియాకత్ అలీ, మహమ్మద్ అంకుష్, రాజయ్య, ఉప్పుల సాంబశివారెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు రాజ్యాంగ వ్యతిరేకం




**మహుబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన జూలై 31** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గంతో అదనంగా రెండు గంటల పని పెంపు రాజ్యాంగ వ్యతిరేకం అని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్ళ కంటి సూర్యంలు అన్నారు. నేడు జిల్లా కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాల పై %ఇఖఆ% రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా %తీఎ% బస్సు స్టాండ్ నుండి పారెస్ట్ ఆఫీస్, అండర్ బిడ్జి, నెహ్రూ సెంటర్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీ,నిర్వహించారు.అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి, సూర్యం లు మాట్లాడుతూ,రాష్ట్ర,ప్రభుత్వం 282 జీవోను విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60 లక్షల మంది,కార్మికులను, పారిశ్రామిక పెట్టుబడిదారీ వర్గం దోచుకోవటానికి పని గంటలు పెంచారని అన్నారు ఇది భారత రాజ్యాంగం వ్యతిరేకం అని అన్నారు.. ఎనిమిది గంటల పని నుండి నేడు 10 గంటల వరకు ఎవరికి మేలు చేస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని అమలు కావాలని దేశవ్యాప్తంగా ఎన్నో కార్మిక వర్గ పోరాటాలు జరిగాయని ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల అమలులో భాగంగా ప్రజా పరిపాలన అంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గంపై భారాన్ని మోపటం ద్వంద నీతిని, అవకాశవాద వైఖరిని తెలియజేస్తుందని వారు అన్నారు. దీనిపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన తెలియజేసారు. ఈ ఇతరులలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న రాష్ట్ర నాయకులు బానోతు రామ్ లాల్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియా బిక్కు, హమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య, రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వడ్లకొండ లక్ష్మయ్య తో పాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముందంపల్లి వీరన్న,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమాగాని సత్యంలు తదితరులు సందేశం ఇచ్చారు పాల్గొన్నారు... అనంతరం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కు జిల్లా లేబర్ అధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# ఫిరాయింపుల రాజకీయాలకు!! చావు దెబ్బ -ప్రజాస్వామ్యానికి సరికొత్త దారి!

## సుప్రీంకోర్టు తీర్పు..పునరుజ్జీవనానికి ఒక ముందడుగు





**నిర్మల్:జూలై 31:తెలంగాణ సేన న్యూస్ :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో, శాసనసభ సభ్యుల బాధ్యతలు, వారి నైతిక విలువలు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఈ నేపథ్యంలో, 10 మంది ఎమ్మెల్యేల అనర్హత కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు వెలువరించిన తాజా తీర్పు ఒక మైలురాయిగా నిలుస్తుంది. స్పీకర్‌కు మూడు నెలల గడువు విధించడం, పార్టీ ఫిరాయింపుల పిటిషన్లను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచడం సరికాదని స్పష్టం చేయడం దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు నాంది పలుకుతుంది. ఈ తీర్పు కేవలం ఒక నిర్దిష్ట కేసు పరిష్కారానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ప్రజాప్రతినిధుల ప్రవర్తనను, ఫిరాయింపుల నిరోధక చట్టం అమలును గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

ఫిరాయింపుల మహమ్మారి... ప్రజాస్వామ్యానికి పెను సవాలు

భారత రాజకీయాల్లో ఫిరాయింపులు ఒక ప్రధాన సమస్యగా మారాయి. పార్టీలు మారడం, అవిశ్వాస తీర్మానాల సమయంలో పార్టీ విధించిన విప్‌ను ధిక్కరించడం వంటివి ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను సవాళ్లు విసురుతున్నాయి. 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టం (పదో షెడ్యూల్), ప్రజాప్రతినిధుల నైతికతను, పార్టీల స్థిరత్వాన్ని కాపాడాలనే లక్ష్యంతో రూపొందించబడింది. అయితే, ఈ చట్టం అమలులో అనేక లోపాలు, జాప్యాలు ఫిరాయింపులకు అడ్డుకట్ట వేయలేకపోయాయి. చాలా సందర్భాల్లో, అనర్హత పిటిషన్లపై స్పీకర్లు సంవత్సరాల తరబడి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో ఉంచడం, తద్వారా ఫిరాయించిన ఎమ్మెల్యేలు పదవుల్లో కొనసాగడం చూస్తూనే ఉన్నాం. ఇది ప్రజా తీర్పును అపహాస్యం చేయడమే కాకుండా, రాజకీయ అస్థిరతకు, అనైతికతకు దారితీసింది.

సుప్రీంకోర్టు తాజా తీర్పు ఈ జాప్యాన్ని తీవ్రంగా తప్పుబట్టడం ద్వారా, స్పీకర్లకు ఒక స్పష్టమైన సందేశాన్ని పంపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా వ్యవహరించాలని ఆదేశించడం చారిత్రాత్మకమైనది. ఇది స్పీకర్ల విచక్షణాధికారాన్ని తగ్గించి, వారికి మరింత జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది.

స్పీకర్ పాత్ర.. రాజ్యాంగ బద్ధత వర్సెస్ రాజకీయ ప్రయోజనాలు

ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం, ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునే అధికారం ఆయా రాష్ట్రాల శాసనసభ స్పీకర్‌కు ఉంటుంది. అయితే, చాలా సందర్భాల్లో స్పీకర్లు రాజకీయ పార్టీలకు చెందిన వారే కావడంతో, వారి నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలతో ముడిపడి ఉంటాయనే విమర్శలు ఉన్నాయి. పాలక పక్షానికి అనుకూలంగా, ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా స్పీకర్లు వ్యవహరిస్తున్నారని, అందుకే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతుందని అనేక సంఘటనలు నిరూపించాయి.

సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ఈ కీలక అంశాన్ని స్పృశించాయి. "ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాతే స్పీకర్ నోటీసులు ఇచ్చారని" కోర్టు పేర్కొనడం, ఈ కేసులో స్పీకర్ వ్యవహరించిన తీరుపై పరోక్షంగా అసంతృప్తిని వ్యక్తం చేయడమే. స్పీకర్ పదవికి రాజ్యాంగపరమైన గౌరవం, నిష్పాక్షికత అవసరం. కానీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ నిష్పాక్షికత ప్రశ్నార్థకంగా మారుతోంది. సుప్రీంకోర్టు తీర్పు స్పీకర్లకు వారి రాజ్యాంగ బాధ్యతలను గుర్తుచేసి, రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. ఇది స్పీకర్ పదవికి నిజమైన గౌరవాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతుంది.

**పార్లమెంట్‌కు సుప్రీంకోర్టు సూచన.. శాసన సంస్కరణల ఆవశ్యకత**

"పార్టీ ఫిరాయింపులపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని" సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడటం, ఈ సమస్య మూలాలకు వెళ్లాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగులు, సందిగ్ధతలను తొలగించి, మరింత పటిష్టమైన, సమర్థవంతమైన చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది. స్పీకర్ నిర్ణయాలపై జాప్యాన్ని నివారించడానికి, ఫిరాయింపులను మరింత సమర్థవంతంగా నిరోధించడానికి చట్టంలో స్పష్టమైన నిబంధనలు ఉండాలి.

ఒకవేళ, అనర్హతపై స్పీకర్ తీసుకున్న నిర్ణయం న్యాయ సమీక్ష పరిధిలోకి రావాలా వద్దా అనే అంశంపై గతంలోనూ చర్చలు జరిగాయి. కిహోతో హోలోహాన్ కేసులో సుప్రీంకోర్టు స్పీకర్ నిర్ణయాన్ని న్యాయ సమీక్ష పరిధిలోకి తీసుకొచ్చినప్పటికీ, న్యాయస్థానాలు నేరుగా జోక్యం చేసుకోకుండా, స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో విపరీతమైన జాప్యం జరిగితేనే జోక్యం చేసుకునే పరిమితులను నిర్ధారించింది. ఇప్పుడు, సుప్రీంకోర్టు నిర్దిష్ట గడువు విధించడం ద్వారా, ఈ జాప్యాన్ని నివారించడానికి ఒక బలమైన అడుగు వేసింది. ఫిరాయింపు నిరోధక చట్టం అమల్లోకి వచ్చి దశాబ్దాలు గడిచినా, దాని అసలు లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరడం లేదనే వాదనకు ఈ తీర్పు బలం చేకూర్చింది.

ప్రజాస్వామ్య విలువలకు రక్షణ.. ఓటరు సార్వభౌమాధికారం

ప్రజాస్వామ్యంలో, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. ఒక పార్టీ టిక్కెట్‌పై గెలిచి, తర్వాత పదవులు, ప్రయోజనాల కోసం మరో పార్టీలోకి ఫిరాయించడం ప్రజా తీర్పును ధిక్కరించడమే. ఇది ఓటర్ల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది, రాజకీయ వ్యవస్థపై అపనమ్మకాన్ని పెంచుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పు ఈ విధమైన అనైతిక రాజకీయాలకు అడ్డుకట్ట వేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడానికి గణనీయంగా దోహదపడుతుంది.

ఈ తీర్పు రాజకీయ పార్టీలకు, ఎమ్మెల్యేలకు ఒక స్పష్టమైన హెచ్చరిక. "విచారణను పొడిగించడానికి ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తే, స్పీకర్ ప్రతికూల నిర్ణయం తీసుకోవచ్చని" సుప్రీంకోర్టు స్పష్టం చేయడం, ఫిరాయింపుదారుల వ్యూహాలకు చెక్ పెడుతుంది. ఇకపై, అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయడం ద్వారా పదవులను అనుభవించాలనే ఆలోచనలకు అడ్డుకట్ట పడుతుంది. ఇది పార్టీ క్రమశిక్షణను పెంచి, ఎమ్మెల్యేలు తమ పార్టీ సిద్ధాంతాలకు, ప్రజలకు మరింత జవాబుదారీగా ఉండేలా చేస్తుంది. సుప్రీంకోర్టు తీర్పు భారత ప్రజాస్వామ్యానికి ఒక శుభ పరిణామం. ఇది ఫిరాయింపుల నిరోధక చట్టం అమలును బలోపేతం చేస్తుంది, ప్రజాప్రతినిధులలో జవాబుదారీతనాన్ని పెంచుతుంది, రాజకీయ వ్యవస్థలో నైతికతను పునరుద్ధరిస్తుంది. అయితే, ఈ తీర్పు కేవలం ఒక ప్రారంభం మాత్రమే. పార్టీ ఫిరాయింపుల మహమ్మారిని పూర్తిగా అంతం చేయడానికి, పార్లమెంట్ మరింత పటిష్టమైన, సకాలంలో పనిచేసే చట్టాన్ని రూపొందించడం తక్షణావసరం. ఉదాహరణకు, అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి ఒక స్వతంత్ర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం లేదా గడువులోగా నిర్ణయం తీసుకోని పక్షంలో స్పీకర్ అధికారాలను పరిమితం చేయడం వంటి అంశాలను పరిశీలించవచ్చు. అప్పుడే, భారత ప్రజాస్వామ్యం మరింత పరిణతి చెంది, ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తుంది. ఈ తీర్పు రాజకీయ పక్షాలకు, ప్రజలకు మధ్య ఉన్న విశ్వాస లోపాన్ని తగ్గించి, రాజకీయాల్లో పారదర్శకతను, నిబద్ధతను పెంపొందించడానికి ఒక మార్గాన్ని చూపుతుంది. ఇది ఫిరాయింపుల రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటంలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తుంది. ఈ తీర్పు తర్వాత పార్లమెంట్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో, ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఎలాంటి సంస్కరణలు వస్తాయో వేచి చూడాలి.

**వెంక గారి భూమయ్య**
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863



# నేడే కొత్తగూడ లో మంత్రి సీతక్క పర్యటన



**కొత్తగూడ తెలంగాణ సేన :** గత పది ఏండ్ల లో అర్హులైన కుటుంబాలకు ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇచ్చిన దాఖలు లేవు మాటల గారడీలు చేసి కనీసం రేషన్ కార్డు ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు అందజేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రతి కుటుంబానికి అర్హత కల్పించాలని పేదవారి ఆకలి తీర్చాలని ఎక్కడలేని విధంగా సన్న బియ్యం కార్యక్రమా%శీ% చేపట్టారు తద్వారా నూతన రేషన్ కార్డులు అందుకోబోతున్న రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రత్యేక శుభాకాంక్షలు ఇకనుండి తమ తమ కుటుంబాలు కూడా సన్నబియ్యం రేషన్ షాప్ ద్వారా పొందవచ్చును . ఉదయం గం 11:30 కు రేషన్ కార్డు లబ్ధిదారులకు మంత్రి సీతక్క చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ. ఉదయం 12:10 కు రైతు వేదిక నందు మొక్కలు నాటుట కార్యక్రమం. మధ్యాహ్నం 12:30 కు మొండ్రాయి గూడెం నందు అంగన్వాడి నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవం. మధ్యాహ్నం 01:30 కు ఓటాయి క్రాస్ రోడ్డు వద్ద నూతన బ్రిడ్జి ప్రారంభోత్సవం. మధ్యాహ్నం 2:10కు ఓటాయి నందు ఐటీడీఏ నుండి సీ సీ రోడ్డు ప్రారంభోత్సవం జరుగును కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర , జిల్లా, మండల నాయకులు పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, బ్లాక్ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు , బూత్ కమిటీ అధ్యక్షులు, కిసాన్ సెల్ విభాగం, యూత్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, మహిళ నాయకురాలు"లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోషల్ మీడియా విభాగం , పత్రిక ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సకాలంలో పాల్గొనగలరని పిలుపు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సారయ్య

# మృతి చెందిన మాజీ సర్పంచ్ కుటుంబాన్ని ఓదార్చిన బడే నాగజ్యోతి



**ములుగు తెలంగాణ సేన :** అనారోగ్యంతో మృతి చెందిన పోట్లాపూర్ మాజీ సర్పంచ్ ఏలూరు సూరమ్మ గారి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి %డ% మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగు జ్యోతి ములుగు జిల్లా కేంద్రంలోని ప్రగతి కాలనీకి చెందిన ఏలూరు వెంకటనారాయణ రెడ్డి సతీమణి పోట్లాపూర్ మాజీ సర్పంచ్ ఏలూరి సూరమ్మ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు... కార్యక్రమంలో వేములపల్లి బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిల జిల్లా పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, వేల్పుల సత్యం, గండి కుమార్, గరిగే రఘు, బైకాని సాగర్, ఉయ్యాల భద్రయ్య, మాదం సాగర్, దూడబోయిన శ్రీనివాస్,ఇరూప విజయ,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

### ఆవిష్కరిస్తున్న గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి గోపాల్, ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట తెలంగాణ సేన :** ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ కరపత్రాలను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ సూపరిండెంట్ డాక్టర్ పి గోపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాల హక్కుల కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆగస్టు 7న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గుండు బాబ్జీ, చెన్నారావుపేట మండల నాయకులు మేరుగు శంకర్ లింగం, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు

# ప్రతిపక్ష నాయకుడిని చూసి చంద్రబాబుకు భయమెందుకు ? : వైఎస్ జగన్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకుడినైన తనను చూసి ఏపీ సీఎం చంద్రబాబు భయపడుతున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకుడినైన తనను చూసి ఏపీ సీఎం చంద్రబాబభయపడుతున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడఅన్నారు. తన పర్యటనకు వేలాదిమంది పోలీసులను మోహరించి తన అభిమానులను అడ్డుకోవడంపై మండిపడ్డారు. నెల్లూరుజిల్లా జైలులో ఉన్న వైసీపీ నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించారు. అనంతర మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ఇంటిపైకి టీడీపీ శ్రేణుల దాడుల గురించి వాకాబు చేశారు.నంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆరోపించారు. తన పర్యటనను అడ్డుకోవడానికి అనేక ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని సూపర్‌సిక్స్ హామీల గురించి ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలులో పెడుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని పేర్కొన్నారు.మహిళా నాయకులు రోజా, రజని, ఉప్పాడ హారిక పై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మద్యం మాఫియాకు చంద్రబాబు డాన్‌ల వ్యవహరిస్తున్నారని తెలిపారు. మద్యంకమీషన్లను పంచుకుం

టున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలని జగన్ అన్నారు. మరో మూడేళ్ల అనంతరం వైసీపీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబుకు, తప్పులు చేస్తున్న అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతామని హెచ్చరించారు.



# సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కిన ఘటనలో వార్డెన్, సూపర్‌వైజర్ సస్పెన్షన్



జిల్లాలోని ఉండవెల్లి మండలం అలంపూరు చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కిన ఘటనపై జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సీరియస్ అయ్యారు. జోగులాంబ గద్వాల : జిల్లాలోని ఉండవెల్లి మండలం అలంపూరు చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కిన ఘటనపై జిల్లా కలెక్టర్ బీఎం సంతోష సీరియస్ అయ్యారు. సమస్యలపై నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ రజిత, సూపర్‌వైజర్ నవీన్‌ను సస్పెన్షన్ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ , గార్డెన్ హౌజ్ మాస్టర్‌లకు మెమోలు జారీ చేశారు.పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను విన్నవించేందుకు సుమార్ ఏడు కిలోమీటర్లు జాతీయ రహదారిపై నడుచుకుంటూ కలెక్టరేట్‌కు బయలు దేరారు. వారిని పోలీసులు, అధికారులు అడ్డగించినా కాని పాదయాత్రను నిర్వహించారు. చివరకు పోలీసుల సూచనతో డీసీఎంలో ఎక్కిన విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు.సీఐతోపాటు తాసీల్దార్లు ప్రభాకర్, జ్యోషి విద్యార్థుల సమస్యలను విన్నారు. 5 తరగతి నుంచి ఇంటర్ వరకు 635 మంది విద్యార్థులు చదువులు సాగిస్తున్నామని , పాఠశాలలో విద్యార్థుల కనీస వసతులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్లు లేక ఇక్కట్లు పడుతున్నామని కన్నీరు పెట్టుకున్నారు.బిల్డింగ్ యజమాని ధర్మారెడ్డి విద్యార్థులకు కల్పించాల్సిన వసతులను కల్పించకుండా నిత్యం పాఠశాలలో ఉంటూ విద్యార్థులను ఇష్టమొచ్చిన్నట్లుగా కొడుతున్నాడని, ఫిర్యాదు చేశారు. సీఐ రవిబాబు మాట్లాడుతూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మీ సమస్యలు త్వరలో పరిష్కరించేందుకు చ ర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు . విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ ముందుగా డిప్యూటీ వార్డెన్ , సూపర్‌వైజర్‌లను సస్పెన్షన్ చేస్తూ మరో ఇద్దరికి మెమోలు జారీ చేశారు

## సిగాచీ' ఘటనపై హైకోర్టులో పిటిషన్.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనపై హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. సిగాచీ పరిశ్రమ ప్రమాదంపై పిల్ దాఖలు చేసిన కే బాబు అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు లేకపోవడంతో పేలుడు కారణమని పిటిషనర్ ఆరోపించారు. పేలుడు కారణంగా చనిపోయిన వారిలో ఇంకా ఎనిమిది మంది ఆచూకీ ఇప్పటి వరకు దొరకలేదని ధర్మాసనానికి పిటిషన్ తెలిపారు. బాధితులకు పరిహారం ప్రకటించినా ఇంకా చెల్లించలేదని పిటిషనర్ న్యాయవాది తెలిపారు. సిగాచీ పరిశ్రమ యజమానిని ఇప్పటి వరకు అరెస్టు చేయలేదని, ప్రమాదంపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను బయటపెట్టాలన్న న్యాయవాది కోర్టును కోరారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని పాశమైలారం వద్ద ఉన్న సిగాచీ ఫ్యాక్టరీలో గత నెల 30న ఉదయం సమయంలో పేలుడు సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో 143 మంది కార్మికులు ఫ్యాక్టరీలో ఉన్నారు. ఇందులో 61 మంది కార్మికులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మరో 40 మందికార్మికులు మరణించినట్లుగా కంపెనీ ప్రకటించింది. ఎనిమిది మంది మృతదేహాలు ఇప్పటి వరకు ఆచూకీ దొరకలేదు. ప్రమాదంలో 30 మందికిపైగా కార్మికులు గాయపడ్డట్లుగా కంపెనీ తెలిపింది. మృతుల కుటుంబాలకు కంపెనీ రూ.కోటి పరిహారం ప్రకటించింది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని..గాయపడ్డ కార్మికులకు వైద్యం అందజేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రూ.కోటి పరిహారం విషయంలో స్పష్టత లేదంటూ పిటిషనర్ తెలిపారు. పేలుడు ఘటనపై కేసు విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆయన పిటిషనర్‌ను కోరారు



# సాగునీళ్ల కోసం తిప్పర్తిలో రైతుల ధర్నా..



మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో డి 40, డి 39 కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని తిప్పర్తి మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో చేశారు. ల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో డి 40, డి 39 కాలువలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని తిప్పర్తి మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో చేశారు. నాగార్జునసాగర్ నుండి 26 గేట్ల ద్వారా నీళ్లు పోతున్నప్పటికీ జిల్లా మంత్రులు, శాసనసభ్యులు కనీసం అవగాహన లేకుండా నల్లగొండ జిల్లాను ఎండ పెడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉదయ సముద్రం 1.5 టిఎంసి పూర్తిస్థాయిలో నింపి ఆయకట్టు పరిధిలోని అన్ని చెరువులు నింపి, రైతులకు పంటల కోసం నీరు అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు వారాబంది పేరుతో ఐటిపాముల కాలువకు వారం రోజులునీళ్లు వదులుతున్నారు.కానీ, తిప్పర్తి మండలంలోని 40, ా 39 కాల్వకు వారబంది అమలు చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు కాలువ వెంట తిరిగి అన్ని చెరువులను నింపే విధంగా ప్రయత్నం చేయాలన్నారు.ధికార పార్టీ నాయకులు కళ్లు తెరిచి రాజకీయాలు పక్కన పెట్టి తిప్పర్తి మండలం లోని చెరువుల నింపే విధంగా అధికారుల పైన స్థానిక మంత్రిపైనా ఒత్తిడి తీసుకొచ్చి ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరారు.ఆదివారం వరకు పూర్తిస్థాయిలో కాలువలు వదలక పోతే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో..మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కందుల లక్ష్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం, రైతులు గుండెబోయిన రామచంద్ర, గుండేబోయిన సైదులు, రొట్టెల జానయ్య, దేవి రెడ్డి లింగారెడ్డి, చింతకుంట్ల దయాకర్ రెడ్డి, నూకల ప్రవీణ్, రావుల సందీప్, నూకల రాజీవ్, బైరగోని శ్రీను జాకటి బాలయ్య, కట్ట కిట్టు, గుండు రవి, జానీ పాషా, కస్పరాజు వెంకన్న, రొట్టెల సైదులు, మర్రి వెంకన్న, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం



. నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో మొత్తం 26 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఎగువ నుంచి 2,56,453 క్యూసెక్కుల వరద వస్తుంగా, 2,96,522 క్యూసెక్కులు బయటకు వెళ్తున్నది. %నల్లగొండ: నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో మొత్తం 26 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఎగువ నుంచి 2,56,453 క్యూసెక్కుల వరద వస్తుంగా, 2,96,522 క్యూసెక్కులు బయటకు వెళ్తున్నది. స్పిల్‌వే గేట్ల ద్వారా 2,78,520 క్యూసెక్కులు వెళ్తున్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అందుగులు కాగా, ప్రస్తుతం 585.40 అడుగుల వద్ద ఉన్నది. మొత్తం నీటి నిల్వ 312.04 టీఎంసీలకుగాను 298.5 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.కాగా, సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటంతో సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు నిండు కుండలా మారింది. దీంతో అధికారుల ప్రాజెక్టు పది గేట్లను మూడు మీటర్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు 2,51,259 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175.00 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం 171.028 అడుగులు. జలాశయం గరిష్ఠ నీటి నిలువ సామర్థ్యం 45.77 టీఎంసీలకుగాను 42.160 టీఎంసీలు ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తి ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకేజీ ద్వారా 400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లు ఎత్తి నీటి విడుదల



నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల( %జీబతీఝశ్రీఝ%) , సుంకేశులనుంచి శ్రీశైలానికి 2.93 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా స్పిల్‌వే నుంచి 2.16 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగుల వరకు నీరుంది.ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215. 80 టీఎంసీలకు ప్రస్తుతం 203.40 టీఎంసీల నీరు నిలువ ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేసి 65,972 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. విద్యుదుత్పత్తి కోసం 10 గేట్లు ఎత్తి 16,600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పులిచింత ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.44 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 2.51 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 45.77 టీఎంసీలకు గాను ప్రస్తుతం 39.83 టీఎంసీల నీరు నిలువ ఉంది.

## ఏపీ లిక్కర్ స్కాంలో 11 కోట్లు పట్టివేత




ఏపీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్‌లో అక్రమ మద్యంతోపాటు, రూ.11 కోట్ల నగదు డంప్‌ను సిట్ అధికారులు గుర్తించారు. ఏపీ లిక్కర్ స్కాంలో 11 కోట్లు పట్టివేతశంషాబాద్ మండలం కాచారంలోని ఓ ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో డంప్ స్వాధీనం2024 జూలైలోనే ఇక్కడ నిల్వ ఏపీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్‌లో అక్రమ మద్యంతోపాటు, రూ.11 కోట్ల నగదు డంప్‌ను సిట్ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఏ-40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం మేరకు అధికారులు సోదాలు చేపట్టారు. వరుణ్, చాణక్య 12 పెట్టెలలో రూ.11 కోట్లు దాచినట్టు అంగీకరించడంతో దాడులు చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. 2024 జూన్‌లో ఈ మొత్తాన్ని దాచినట్టు అధికారులు వెల్లడించారు.నాకు సంబంధం లేదు : రాజ్ కెసిరెడ్డిఅధికారులకు పట్టుబడిన రూ.11 కోట్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ కేసులో ఏ1గా ఉన్న రాజ్ కెసిరెడ్డి కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఫాంహౌస్ యజమాని విజయేందర్‌రెడ్డికి పలు వ్యాపారాలు ఉన్నాయని చెప్పారు. ఇంజినీరింగ్ కాలేజీ, హాస్పిటల్స్ ఉన్నాయని, రూ.వందల కోట్ల టర్నోవర్ ఉందని తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు

## మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..?



రాహుల్‌కు హరీశ్‌రావు సూటి ప్రశ్న తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

## ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం.. కాంగ్రెస్ సర్కార్‌పై ఆర్ఎస్పీ ఫైర్



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. కార్పొరేట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. కార్పొరేట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బహుజనులకు తీరని అన్యాయం చేస్తుందంటూ ఆర్ఎస్పీ మండిపడ్డారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు పథకం పెట్టి ప్రతి నియోజకవర్గం నుండి ఎస్సీలను వ్యాపారరంగంలోకి అడుగుపెట్టేలా చేసి, ఎవరి కాళ్ల మీద వాళ్లు ఆత్మగౌరవంతో నిలబడేలా చేసింది. అంతేకాదు, ఎస్సీలు పారిశ్రామిక రంగంలో రాణించాలని, కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లకు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్‌లో 40 శాతం మినహాయింపును ఇచ్చి ప్రోత్సహిస్తే.. తాజాగా గురుకులాల టెండర్లలో కూడా ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి మినహాయింపు ఇవ్వలే. రేవంత్ రెడ్డి -కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మినహాయింపు లేకుండా చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీలు కాంట్రాక్టర్లుగా పనికిరారని పరోక్షంగా చెబుతూ వివక్ష చూపుతుంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దుయ్యబట్టారు.చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మల్లికార్జున్ ఖర్గేను తీసుకొచ్చి, దళిత బంధు పథకం కింద ఎస్సీలకు 12 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఒక్కరికీ ఇవ్వలేదు. ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, కాంట్రాక్టుల్లో 18 శాతం రిజర్వేషన్లు ఇస్తామని 18 నెలల కాలంలో ఒక్క కాంట్రాక్ట్ కూడా ఎస్సీ, ఎస్టీ లకు ఇవ్వలేదు. అందుకే రేవంత్ రెడ్డి సర్కార్, కాంగ్రెస్ పార్టీ దళితులకు వ్యతిరేకమైనవి. ఖర్గే గారు మీ మోసాన్ని మా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. ఇంకా సిగ్గు లేకుండా పాదయాత్రలు చేస్తరంట! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# మిగిలిపోయిన అన్నంతో చీజీ రైస్ బాల్స్ ఇలా చేస్తే ప్లేట్ ఖాళీ చేస్తార



వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని వృథా చేయకుండా, రుచికరమైన చీజీ రైస్ బాల్స్‌గా మార్చే సులభమైన రెసిపీని తెలుసుకుందాం. ఈ వంటకం సాధారణ పదార్థాలతో తయారవుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన స్నాక్‌గా నిలుస్తుంది. ఏడు సులభమైన స్టెప్స్ తో ఈ రెసిపీ తయారు చేయడం ఎంతో సులభం. అంతేకాదు ఆహార వృథాను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ రెసిపీని తయారు చేయడానికి మొదటగా వంటగదిలో మిగిలిపోయిన అన్నాన్ని సేకరించడం ముఖ్యం. ఇది సాదా అన్నం కావచ్చు లేదా కూరగాయలు కలిపిన అన్నం కావచ్చు. అన్నం కొంచెం పొడిగా ఉంటే, అది రైస్ బాల్స్ తయారీకి బాగా సరిపోతుంది. ఈ దశలో అన్నాన్ని ఒక పెద్ద గిన్నెలోకి తీసుకుని, దానిని చేతితో కొద్దిగా విరిచి మెత్తగా చేయాలి, తద్వారా ఇతర పదార్థాలతో కలపడం సులభమవుతుంది.

### రుచికరమైన పదార్థాలను జోడించడం

అన్నంలో రుచిని పెంచడానికి, సన్నగా తరిగిన ఉల్లిపాయలు, క్యారెట్, బీన్స్ లేదా ఇతర కూరగాయలను జోడించాలి. ఈ కూరగాయలు మిశ్రమానికి క్రంచీ టెక్స్చర్‌ను అందిస్తాయి. అలాగే, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి, మరియు గరం మసాలా వంటి సుగంధ ద్రవ్యాలు చల్లితే రుచి మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఈ దశలో అన్ని పదార్థాలను బాగా కలపడం ముఖ్యం, తద్వారా రుచి సమానంగా వ్యాపిస్తుంది.

### చీజ్‌తో రుచిని పెంచడం

ఈ రెసిపీకి ప్రత్యేక ఆకర్షణ చీజ్. మొజారెల్లా లేదా చెడ్డార్ చీజ్‌ను తురిమి అన్నం మిశ్రమంలో కలపాలి. చీజ్ రైస్ బాల్స్‌కు క్రీమీ టెక్స్చర్ మరియు రిచ్ రుచిని జోడిస్తుంది. చీజ్‌ను మిశ్రమంలో సమానంగా కలిపితే, బాల్స్ వేయించినప్పుడు లోపల మెత్తగా, బయట క్రిస్పీగా ఉంటాయి, ఇది స్నాక్‌ను మరింత ఆకర్షణీయంగా చేస్తుంది.

### మిశ్రమాన్ని బాల్స్ చుట్టడం

మిశ్రమం సిద్ధమైన తర్వాత, దానిని చిన్న చిన్న బాల్స్ గా చుట్టడం తదుపరి దశ. చేతులను కొద్దిగా నీటితో తడిచేసుకుంటే మిశ్రమం అంటుకోకుండా సులభంగా బాల్స్ గా చుట్టవచ్చు. బాల్స్ గా చిన్నగా ఉండేలా చూసుకోవాలి, తద్వారా అవి సమానంగా వేగుతాయి మరియు సర్వ్ చేయడానికి అనుకూలంగా ఉంటాయి. ఈ దశలో మిశ్రమాన్ని గట్టిగా నొక్కి ఆకారం ఇవ్వడం ముఖ్యం.

### బ్రెడ్‌క్రంబ్స్‌తో కోటింగ్ చేయడం

రైస్ బాల్స్‌ను క్రిస్పీగా మార్చడానికి, వాటిని బ్రెడ్‌క్రంబ్స్‌తో కోట్ చేయాలి. ముందుగా, బాల్స్ గా కొట్టిన గుడ్డు లేదా కార్న్‌ఫ్లోర్ మిశ్రమంలో ముంచి, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో రోల్ చేయాలి. ఈ కోటింగ్ బంతులుగా గోల్డెన్ క్రస్ట్‌ను అందిస్తుంది మరియు వేయించినప్పుడు అదనపు క్రంచీనెస్‌ను జోడిస్తుంది.

### రైస్ బాల్స్‌ను వేయించడం

తయారుచేసిన రైస్ బాల్స్‌ను మీడియం వేడి నూనెలో లోతుగా వేయించాలి. నూనె చాలా వేడిగా ఉంటే బయట కాలిపోయే అవకాశం ఉంది, కాబట్టి వేడిని నియంత్రించడం ముఖ్యం. వీటిని జాగ్రత్తగా నూనెలో వేసి, అన్ని వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు వేయించాలి. వేగిన తర్వాత, వాటిని కాగితపు టవల్‌పై ఉంచి అదనపు నూనెను తొలగించాలి.

### సాస్‌తో సర్వ్ చేయడం

చీజీ రైస్ బాల్స్‌ను రుచికరమైన సాస్‌తో సర్వ్ చేయడం ఈ వంటకానికి అదనపు ఆకర్షణను జోడిస్తుంది. టమోటా కెచప్, మయోన్నైస్, లేదా స్పైసీ చట్నీ వంటి సాస్‌లు ఈ స్నాక్‌కు బాగా సరిపోతాయి. వేడిగా ఉన్న రైస్ బాల్స్‌ను సాస్‌తో ప్లేట్‌లో అందంగా అలంకరించి సాయంత్రం టీ సమయంలో లేదా పార్టీలలో సర్వ్ చేయవచ్చు, ఇది అందరినీ ఆకట్టుకుంటుంది.

# అవిసె గింజలు రోజూ తింటే ఆ వ్యాధి నయమవుతుందా వైద్యులు ఏమంటున్నారు



అవిసె గింజలు, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలుస్తారు. ఇవి మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలతో నిండిన ఈ గింజలు గుండె ఆరోగ్యం నుండి మధుమేహ నియంత్రణ వరకు అనేక విధాలుగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవిసె గింజల ఆరోగ్య ప్రయోజనాలను వాటిని ఆహారంలో ఎలా చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు మధుమేహం ఉన్నవారికి గొప్ప ఆహార ఎంపికగా పనిచేస్తాయి. ఈ గింజల్లోని అధిక ఫైబర్ కంటెంట్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారంలోని చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, దీనివల్ల రక్త గ్లూకోస్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కొన్ని పరిశోధనల ప్రకారం, రోజూ 10 గ్రాముల అవిసె గింజల పొడిని తీసుకోవడం వల్ల టైప్-2 మధుమేహం ఉన్నవారిలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఈ గింజలు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి, ఇది మధుమేహ నిర్వహణలో కీలకం.

### గుండె ఆరోగ్యానికి మేలు

అవిసె గింజల్లో ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లం రూపంలో పుష్కలంగా ఉంటుంది, ఇది గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఈ గింజలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. రోజూ అవిసె గింజలను తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా ప్రీ-డయాబెటిక్ రోగులలో సిస్టోలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గుతుంది. ఈ గింజల్లోని లిగ్నాన్స్ మరియు ఫైబర్ గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి గుండె సంబంధిత సమస్యల నివారణకు సహజమైన మార్గంగా పనిచేస్తాయి.

### జీర్ణక్రియ బరువు నియంత్రణ

అవిసె గింజల్లో ద్రావణీయ మరియు ద్రావణీయం కాని ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఈ ఫైబర్ ఆకలిని నియంత్రిస్తూ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, ఇది బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నవారికి అవిసె గింజలు ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీర బరువు మరియు బాడీ మాస్ ఇండెక్స్ తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలు జీవక్రియను మెరుగుపరచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాయి.

### క్యాన్సర్ నివారణలో సహాయం

అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఈ గింజలు సహాయపడతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. లిగ్నాన్స్ కణాల మరణాన్ని ప్రేరేపిస్తాయి మరియు గడ్డలకు రక్త సరఫరాను తగ్గిస్తాయి, ఇది క్యాన్సర్ వ్యాప్తిని నిరోధిస్తుంది. అవిసె గింజలను రోజూ తీసుకోవడం వల్ల క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే కీమోథెరపీ మందుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

### చర్మం జుట్టు ఆరోగ్యం

అవిసె గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ గింజలు చర్మంలో తేమను నిలుపుకోవడం, చర్మం యొక్క ఒరిగిపోవడం మరియు సున్నితత్వాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అవిసె గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల గాయాలు త్వరగా నయం అవుతాయి మరియు చర్మం సహజమైన గ్లోను పొందుతుంది. అదే విధంగా, ఈ గింజల్లోని పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టును బలంగా మారుస్తాయి.

### ఎలా తీసుకోవాలి?

అవిసె గింజల పూర్తి ప్రయోజనాలను పొందడానికి, వాటిని సరైన రూపంలో తీసుకోవడం ముఖ్యం. మొత్తం గింజలు జీర్ణం కావడం కష్టం కాబట్టి, వాటిని పొడి చేసి తీసుకోవడం ఉత్తమం. ఈ పొడిని స్మూతీలు, పెరుగు, సలాడ్‌లు లేదా చపాతీ పిండిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1-2 టీస్పూన్ల అవిసె గింజల పొడి తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం. అయితే, మధుమేహ మందులు తీసుకునే వారు లేదా రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఈ గింజలను ఆహారంలో చేర్చే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది, ఎందుకంటే అవిసె గింజలు కొన్ని మందులతో సంకర్షణ చెందవచ్చు

# మామిడి పండు తొక్కలో షాకింగ్ బెనిఫిట్స్ దీంతో ఏమేం చేయొచ్చో తెలిస్తే ఇంకెప్పుడూ పడేయరు



వేసవిలో దొరికే మ్యాజికల్ ఫ్రూట్ ఏది అంటే మామిడి పళ్లే అంటారు. రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం ఇవ్వడమే కాకుండా దీని వల్ల ఇంకా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మామిడి పండు తినేసి తొక్కను పడేస్తుంటాం. కానీ, తొక్కతో కూడా కొన్ని రుచికరమైన రెసిపీలను తయారు చేయొచ్చు. దీని రుచి పండు రేంజ్ కు ఏమాత్రం తీసిపోదు. అవేంటో చూద్దాం.. మామిడి సీజన్‌లో మనం ఎక్కువగా పండు గుజ్జును ఆస్వాదిస్తాం, కానీ తొక్కలను విసిరేస్తాం. అయితే, ఈ మామిడి తొక్కలతో రుచికరమైన సృజనాత్మక వంటకాలను తయారు చేయడానికి ఏడు సులభమైన రెసిపీలను పరిచయం చేస్తుంది. చట్నీలు, జామ్‌లు, రిఫ్రెషింగ్ డ్రింక్స్ మరియు స్వీట్‌ల వరకు, ఈ రెసిపీలు వంటగదిలో సమయాన్ని ఆదా చేస్తూ కొత్త రుచులను అందిస్తాయి. ఈ వంటకాలు సాధారణ పదార్థాలతో తయారవుతాయి, ఆరోగ్యానికి మేలు చేస్తాయి ఆహార వృథాను తగ్గిస్తాయి.

### మామిడి తొక్క చట్నీ

మామిడి తొక్కలతో స్పైసీ చట్నీ తయారు చేయడం ఒక అద్భుతమైన ఆలోచన. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, వెల్లుల్లి, ఆవాలు, ఎండుమిర్చి, కొద్దిగా చక్కెరతో కలిపి వేడి నూనెలో వేయించితే రుచికరమైన చట్నీ సిద్ధమవుతుంది. ఈ చట్నీ అన్నం, ఇడ్లీ, దోసెలతో సర్వింగ్ చేయడానికి అనువైనది మరియు తొక్కల్లోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.

### మామిడి తొక్క జామ్

మామిడి తొక్కలను ఉపయోగించి తీపి జామ్ తయారు చేయడం మరొక సులభమైన రెసిపీ. తొక్కలను బాగా కడిగి, మెత్తగా గ్రైండ్ చేసి, చక్కెర, నిమ్మరసంతో కలిపి మందమైన అంటున ఉడికించాలి. ఈ జామ్ రొట్టె, చపాతీ లేదా టోస్ట్‌పై స్ప్రెడ్ చేసి ఆస్వాదించవచ్చు. ఇది తొక్కల్లోని విటమిన్ సి యాంటీఆక్సిడెంట్లను సంరక్షిస్తూ రుచిని అందిస్తుంది.

### మామిడి తొక్క టీ

మామిడి తొక్కలతో రిఫ్రెషింగ్ టీ తయారు చేయడం ఆరోగ్యానికి మేలు చేసే ఆలోచన. తొక్కలను ఎండబెట్టి, మెత్తగా పొడి చేసి, వేడి నీటిలో వేసి కాసేపు ఉడకనివ్వాలి. ఈ టీకి కొద్దిగా తేనె లేదా చక్కెర జోడించి సిప్ చేయవచ్చు. ఈ హెర్బల్ టీ శరీరంలోని విష పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

### మామిడి తొక్క పచ్చడి

మామిడి తొక్కలతో సాంప్రదాయ పచ్చళ్లు తయారు చేయడం ఆహార ప్రియులకు అద్భుతమైన ఎంపిక. తొక్కలను చిన్న ముక్కలుగా కట్ చేసి, ఆవాలు పొడి, ఉప్పు, మిరప పొడి, నూనెతో కలిపి కొన్ని రోజులు ఎండలో ఉంచితే రుచికరమైన అచార్ సిద్ధమవుతుంది. ఈ అచార్ భోజనానికి అదనపు రుచిని జోడిస్తుంది మరియు ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

### మామిడి తొక్క స్మూతీ

మామిడి తొక్కలతో ఆరోగ్యకరమైన స్మూతీ తయారు చేయడం సులభమైన రిఫ్రెషింగ్ రెసిపీ. తొక్కలను బాగా కడిగి, పెరుగు, తేనె, మరియు ఇతర పండ్లతో కలిపి బ్లెండ్ చేయాలి. ఈ స్మూతీ విటమిన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఉదయం లేదా సాయంత్రం స్నాక్‌గా ఆదర్శంగా ఉంటుంది.

### మామిడి తొక్క క్యాండీ

మామిడి తొక్కలతో తీపి క్యాండీ తయారు చేయడం పిల్లలు మరియు పెద్దలకు ఇష్టమైన ట్రీట్. తొక్కలను సన్నగా కట్ చేసి, చక్కెర సిరప్‌లో ఉడికించి, ఎండబెట్టాలి. ఈ క్యాండీ సహజమైన తీపిని అందిస్తుంది మరియు ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఉపయోగపడుతుంది.

# ఇవి మీ ఇంట్లో ఉంటే అదృష్టం మీ వెంటే ఇక తిరుగులేదు డబ్బే డబ్బు

ఇంట్లో చేపల్ని పెంచే అలవాటు చాలా మందిలో ఉంటుంది. ముఖ్యంగా అక్వేరియంలో రంగు రంగుల చేపలు ఉండటం చూడటానికి బాగుంటుంది. కానీ కొన్ని ప్రత్యేకమైన చేపలు ఉంటే అదృష్టం కూడా కలిసివస్తుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. డ్రాగన్ ఫిష్ ఇంట్లో పెంచితే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం ఉంది. వాస్తు ప్రకారం ఈ చేప సంపదను ఆకర్షిస్తుందని చెబుతారు. దాంతో పాటు ఇంట్లో శ్రేయస్సు పెరుగుతుంది. గోల్డ్ ఫిష్ ఉండటం వల్ల ఇంట్లో ప్రశాంతత వస్తుంది. అదృష్టం కూడా కలుగుతుంది. దీని వల్ల ధనసంపత్తి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు రావు అని కూడా అంటున్నారు. బ్లాక్ మూర్ గోల్డ్ ఫిష్.. ఇది ఇంట్లో ఉన్నప్పుడు పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుంది. చెడు దృష్టి ప్రభావం తగ్గుతుంది. ప్రశాంతతతో పాటు ఇంట్లో మంచి వాతావరణం ఏర్పడుతుంది. అదృష్టం కలగడం సహజమే అని అంటున్నారు. కోయ్ ఫిష్ ఇంట్లో పెంచితే అదృష్టం వస్తుందని నమ్మకం ఉంది. ఇది పాజిటివ్ శక్తిని తీసుకురాగలదు. ఈ చేప ధన లాభానికి తోడ్పడుతుంది. ఇల్లు ఆనందంగా మారుతుంది. ఫ్లవర్ హార్న్ ఫిష్.. ఈ చేపల్ని ఇంట్లో పెంచితే అదృష్టం చేకూరుతుంది. ఫెంగ్ షుయ్ లో కూడా ఈ చేపలను మంచి సంకేతంగా చెబుతారు. ఇది ఇంటికి శాంతిని తీసుకురాగలదు. మొల్లిస్ చేపలు.. నలుపు రంగు లేదా సిల్వర్ రంగులో ఉండే మొల్లిస్ చేపలు ఇంట్లో ఉన్నప్పుడు సానుకూల శక్తి చుట్టూ వ్యాపిస్తుంది. ఇంట్లో నిండుగా శుభ వాతావరణం ఏర్పడుతుంది. ఆర్థిక సమస్యలు తగ్గుతాయని చెబుతారు. ఏంజెల్ చేపలు ఇంట్లో ఉంటే మంచి అందం వస్తుంది. ఇంకా ప్రశాంతంగా అనిపిస్తుంది. అదృష్టం కూడా వస్తుందంటారు. వీటిని ఇంట్లో ఉంచితే వాతావరణం కూడా కూల్‌గా ఉంటుందట. బెట్టా ఫిష్ చాలా అందంగా కనిపిస్తాయి. ఈ చేప ధైర్యానికి ప్రతీకగా చెప్పబడుతుంది. ఇంట్లో ఉండటం వల్ల ధైర్యంగా ఉండే శక్తి పెరుగుతుంది. అదృష్టం



కూడా వెంట పడుతుంది. సానుకూలత చుట్టూ ఏర్పడుతుంది. ఇలాంటి చేపలను ఇంట్లో పెంచితే మనసుకు శాంతి, డబ్బు లాభం, అదృష్టం కలుగుతాయని చాలా మంది నమ్ముతారు. కానీ వాటిని బాగా చూసుకోవాలి. వాటికి కావలసిన శుభ్రత, తిండి పెట్టాలి. అప్పుడే ఆ మంచి ఫలితాలు నిజంగా వస్తాయి.

# ఈ పండ్లు చిన్నగున్నా మీ చర్మాన్ని మాత్రం యవ్వనంగా ఉంచుతాయి



వేసవి కాలంలో చర్మం బాగా ప్రభావితమవుతుంది. ఎక్కువ ఉష్ణోగ్రతల వల్ల చర్మం పొడిబారిపోయి మంట వస్తుంది. కానీ సరైన ఆహారం తీసుకుంటే చర్మాన్ని చల్లబరచుకోవచ్చు. వేసవిలో శరీరం హైడ్రేట్ గా ఉండటం చాలా అవసరం. అలాంటి తేమ ఉండే ఆహారాలు తీసుకుంటే చర్మం మెరిసిపోతుంది. ఎండకు తట్టుకోగల శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ వేసవిలో అత్యంత ముఖ్యమైన పండు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. ఇందులో విటమిన్-ఎ, బి, సి ఉంటాయి. ఇవి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి. వేసవిలో ఎక్కువ చెమట వస్తుంది. అప్పుడు ఈ పండు తినడం వల్ల శరీరంలోని నీరు తగ్గకుండా ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఉండి ఆరోగ్యంగా కనిపిస్తుంది. టమాటోలో లైకోపీన్ అనే ముఖ్యమైన పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని ఎండ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. రోజూ టమాటోను ఆహారంలో భాగంగా తీసుకుంటే చర్మం మెరుస్తూ ఉంటుంది. బయట తిరిగే వారు దీన్ని తప్పకుండా తీసుకోవాలి. ఇది సహజమైన సన్ స్క్రీన్ లా పని చేస్తుంది. పెరుగు తినడం వల్ల కడుపు శుద్ధి అవుతుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ వల్ల గట్ కి మేలు కలుగుతుంది. ఇది శరీరంపై మంచి ప్రభావం చూపుతుంది. కడుపు శుద్ధి అవడం వల్ల చర్మం మీద కూడా ప్రకాశం కనిపిస్తుంది. వేసవిలో రోజూ పెరుగు తినడం వల్ల శరీరం చల్లగా ఉండి చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బెర్రీ పండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ అనే హానికర పదార్థాలను తగ్గిస్తాయి. చర్మాన్ని లోపల నుంచి రక్షిస్తాయి. ఇంకా ఈ పండ్ల వల్ల చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. కొల్లాజెన్ పెరగడం వల్ల చర్మం గట్టిగా మెరుస్తూ ఉంటుంది. యవ్వనంగా కనిపించడానికి బెర్రీలు సహాయపడతాయి. దోసకాయ తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇందులో సిలికా అనే పదార్థం ఉంటుంది. ఇది చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. వేసవిలో చర్మం మంటగా అనిపించొచ్చు. అలాంటి సమయంలో దోసకాయ తినడం వల్ల చర్మం ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది శరీరానికి సహజ చల్లదనం ఇచ్చే ఆహారం. వేసవిలో సరైన ఆహారంతో పాటు శుద్ధమైన నీరు తాగడం కూడా అవసరం. ఎండలో ఎక్కువ సమయం గడపడం తగ్గించాలి. తేమ ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు తినాలి. ఇవి చర్మాన్ని లోపల నుంచి బలంగా ఉంచుతాయి.

# అందగత్తెల ఆనందం కోసం అదిరిపోయే లుక్ కొత్తరూపు దిద్దుకున్న చారిత్రక నిర్మాణాలు



మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ ఆతిథ్య మిస్తుంది.. ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్న విశ్వ వ్యాప్త అందగత్తెలు తెలంగాణలోని వివిధ ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు.. రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన యునెస్కో గుర్తింపుపొందిన నిర్మాణం రామప్ప, వేయి స్తంభాలగుడి ఖిలా వరంగల్ సందర్శనకు వస్తుండడంతో అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.. ఆ చారిత్రక నిర్మాణాలను చూసి సుందరీమణులు వాహ్ అనిపించేలా కొత్త రూపుదిద్దుకున్నాయి.. విద్యుత్ దీపాల కాంతులతో వెలిగిపోతున్నాయి.. అందగత్తలను మించిన అందంతో మురిసిపోతున్న ఆ చారిత్రక నిర్మాణాలు ఎలా దగదగలాడుతున్నాయో ఓ లుక్కేయండి మిస్ వరల్డ్ పోటీలకు తొలిసారి తెలంగాణ గడ్డ వేదిక అయింది.. హైదరాబాద్ మహానగరం ఇప్పటికే విశ్వసుందరులను అబ్బురపరిచేలా కొత్త రూపుదిద్దుతుంది..ఆతిధ్యం అదరహో అనిపించింది.. ఇక ఆ సుందరిమణులు తెలంగాణ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు రూట్ మ్యాప్ రెడీ అవ్వడంతో అక్కడ చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి సుందరీమణుల రాక కోసం సర్వం సిద్ధమైంది..14 వ తేదీన 116 దేశాలకు చెందిన అందబామలు ఓరుగల్లు కు రాబోతున్నారు.. కాకతీయ వాసరత్వ సంపద వేయి స్తంభాలగుడి, రామప్ప, కిలా వరంగల్ పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారు..

### వేసవిలో పూల్ మఖానాని ఇలా తింటే బోలెడన్నీ బెనిఫిట్స్..!

వారికి ఘనస్వాగతం పలికి అబ్బురపోయేలా ఏర్పాట్లు చేస్తున్నారు..భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. ఖిలా వరంగల్ కోట, రామప్ప, వేయి స్తంభాలగుడి విద్యుత్ దీపాల కాంతులతో వెలిగి పోతున్నాయి.. ఖిలా వరంగల్ కోట లో సౌండ్స్ అండ్ లైటింగ్ షో ఏర్పాటు చేశారు. 116 దేశాలకు చెందిన అందమైనబామలు ప్రత్యేక వాహనాలలో 14 వ తేదీ సాయంత్రం హనుమకొండ కు చేరుకుంటారు..హనుమకొండ హరిత కాకతీయ హొటల్ లో కొంతసేపు విశ్రాంతి తీసుకొని అక్కడి సాయంత్రం 5 గంటలకు రెండు బృందాలుగా విడిపోతారు.. ఒక గ్రూప్ యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శకు వెళ్తుంది.. మరో గ్రూప్ వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్ కోట సందర్శిస్తారు.. సుందరిమణులు సందర్శించిన పర్యాటక ప్రదేశాలన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.. ప్రత్యేక మెనూ తో వంటకాలను రెడీ చేస్తున్నారు.. మరోవైపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు..

# షుగర్ ఉన్నవారు రోజూ కొబ్బరి నీళ్లు తాగితే ఏమౌతుందో తెలుసా



కొబ్బరి నీళ్లు శరీరానికి శక్తిని అందించే ప్రకృతిసిద్ధమైన డ్రింక్. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, ఎలక్ట్రోలైట్స్, కరిగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడతాయి. వేసవి కాలంలో లేదా శ్రమ ఎక్కువగా చేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగితే శరీరానికి ఉత్సాహం లభిస్తుంది. అయితే మధుమేహం ఉన్నవారికి ఇది పూర్తిగా మంచిదా..? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కొబ్బరి నీళ్లలో సహజంగా ఉండే ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి చక్కెర పదార్థాల ప్రభావం మీద శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఎందుకంటే కొబ్బరి నీళ్లు తాగిన కొద్దిసేపటికే రక్తంలో చక్కెర స్థాయి కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. కొబ్బరి నీటిలో తక్కువ కేలరీలు ఉన్నా.. ఒక్క కప్పు అంటే సుమారుగా 240 మిల్లీలీటర్లలో 6 నుంచి 7 గ్రాముల వరకు సహజ చక్కెరలు ఉండే అవకాశం ఉంటుంది. అయితే దీని గ్లైసెమిక్ సూచిక తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా కాకుండా.. తక్కువ వేగంతో పెంచుతుంది. ఇదే కారణంగా కొబ్బరి నీటిని మితంగా తీసుకుంటే మధుమేహం ఉన్నవారికి పెద్ద హానీ కలగదు. మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీళ్లను పూర్తిగా మానుకోవాల్సిన అవసరం లేదు. కానీ మితంగా తీసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా వ్యాయామం చేసిన తర్వాత లేదా శరీరం నీటిని కోల్పోయినప్పుడు కొబ్బరి నీళ్లను తీసుకుంటే అది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. దీనివల్ల హృదయ ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలో ఉన్న హానికరమైన మూలకాలను తొలగించడంలో ఇది సహకరిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఉపయోగపడుతుంది. కానీ మధుమేహం ఉన్నవారు దీన్ని రోజూ అధిక పరిమాణంలో తీసుకుంటే మాత్రం రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే దీనిని నియంత్రిత పరిమాణంలో అవసరమైన సందర్భాల్లో మాత్రమే తీసుకోవాలి. కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచివే.. అయితే మధుమేహం ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు ఆలోచించి, మితంగా, శరీర పరిస్థితులను గమనిస్తూ తీసుకుంటే మంచిది

# దిగొస్తున్న పుత్తడి ధరలు..



500 తగ్గిన తులం విలువ బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. వరుసగా నాలుగోరోజూ సోమవారం %దిగొస్తున్న పుత్తడి ధరలు.. 500 తగ్గిన తులం విలువ బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. వరుసగా నాలుగోరోజూ సోమవారం కూడా పుత్తడి ధర మరో రూ.500 తగ్గింది. అమెరికా, యూరప్ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీ మార్కెట్లకు తరలించడంతో వీటి ధరలు భారీగా పడిపోయాయి. దేశీయ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.500 తగ్గి రూ.98,020కి పరిమితమైంది.గత శనివారం కూడా పుత్తడి విలువ రూ.600 తగ్గిన విషయం తెలిసిందే. గడిచిన నాలుగు రోజుల్లో పుత్తడి విలువ రూ.3 వేలు తగ్గినట్టు అయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా అంతే స్థాయిలో తగ్గి రూ.97,750గా నమోదైంది.బంగారంతోపాటు వెండి ధరలు తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి మరో వెయ్యి రూపాయలు తగ్గింది. దీంతో ధర రూ.1.13 లక్షలకు చేరుకున్నది. అంతకుముందు ఇది రూ.1.14 లక్షలుగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,337.95 డాలర్లుగాను, వెండి 38.17 డాలర్లుగా ట్రేడవుతున్నది

# అమెరికా సుంకాల దెబ్బ
# భారత స్టాక్ మార్కెట్లు కుదేలు, లక్షల కోట్ల సంపద ఆవిరి!

**భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం సుంకం విధిస్తామన్న అమెరికా**

**దేశీయ మార్కెట్లలో భయాందోళనలు**

**నిఫ్టీ, బీఎస్సీ సెన్సెక్స్ ఢమాల్**

భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఆగస్టు 1 నుంచి 25 శాతం సుంకం, అదనంగా జరిమానా విధిస్తామని అమెరికా ప్రకటించడంతో భారత స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ ప్రకటనతో దేశీయ మార్కెట్లలో భయాందోళనలు నెలకొన్నాయి.ఉదయం 9:17 గంటల సమయానికి నిఫ్టీ 50 సూచీ 0.66 శాతం తగ్గి 24,699.1 పాయింట్ల వద్ద ట్రేడ్ అవగా, బీఎస్ఈ సెన్సెక్స్ 0.71 శాతం నష్టంతో 80,888.01 పాయింట్ల వద్ద నమోదైంది. ప్రారంభ ట్రేడింగ్‌లో 16 ప్రధాన రంగాలు నష్టాలను చవిచూశాయి. స్మాల్-క్యాప్, మిడ్-క్యాప్ సూచీలు సైతం సుమారు 1.25 శాతం చొప్పున పతనమై, పెట్టుబడిదారుల లక్షల కోట్ల సంపద ఆవిరైంది.

**అమెరికా సుంకాల వెనుక అసలు కారణం?**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం సుంకం ప్రకటన చేసినప్పటికీ, భారత్‌తో వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. అయితే, ఈ సుంకం భారత్‌ను ఇతర ప్రధాన వాణిజ్య భాగస్వాములతో పోలిస్తే తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, గత కొన్ని నెలలుగా జరుగుతున్న ద్వైపాక్షిక చర్చలను అస్తవ్యస్తం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**ప్రభావితమయ్యే ప్రధాన రంగాలు**

విశ్లేషకుల అంచనా ప్రకారం అమెరికాకు భారత్ ఎగుమతి చేసే ప్రధాన రంగాలైన టెక్స్‌టైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్



కాంపోనెంట్స్ ఈ సుంకాల వల్ల అత్యధికంగా నష్టపోతాయి. 2024లో భారత్ నుంచి అమెరికాకు దాదాపు 87 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అయ్యాయి. ఇందులో గార్మెంట్స్, రత్నాలు, ఆభరణాలు, పెట్రోకెమికల్స్ వంటివి ప్రముఖంగా ఉన్నాయి.

**ఆర్థిక పరిణామాలు.. భవిష్యత్**

ఈ సుంకాలు భారత ఎగుమతులను గణనీయంగా ప్రభావితం చేయడంతో పాటు, దేశీయ మార్కెట్లలో అస్థిరతను మరింత పెంచాయి. దీని ప్రభావంతో రూపాయి విలువ 0.4 శాతం తగ్గి, నాన్-డెలివరబుల్ ఫార్వర్డ్ మార్కెట్‌లో డాలర్‌కు వ్యతిరేకంగా 87.80 స్థాయికి చేరింది. ఆర్థికవేత్తల అంచనా ప్రకారం ఈ సుంకాలు ఈ ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై 26) వరకు కొనసాగితే భారత్ జీడీపీపై 0.2 శాతం నుంచి 0.5 శాతం వరకు ప్రభావం చూపవచ్చు.

అయితే, భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. ఆగస్టు మధ్యలో న్యూఢిల్లీలో ఆరో రౌండ్ చర్చలు జరిగే అవకాశం ఉందని భారత అధికారులు తెలిపారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో, భారత ఆర్థిక వ్యవస్థ ఈ సుంకాల ప్రభావాన్ని ఎలా తట్టుకుంటుందో వేచి చూడాలి.

# ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేడే సేల్ ఆఫర్




ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్..విమాన టికెట్లపై ప్రత్యేక రాయితీని ప్రకటించింది. 'పేడే సేల్' పేరుతో ప్రకటించిన ఈ ఆఫర్ కింద టికెట్లపై 15 శాతం వరకు తగ్గింపు ధరతో అందిస్తున్నది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేడే సేల్ ఆఫర్

**విమాన టికెట్లపై 15 శాతం వరకు రాయితీ**

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్..విమాన టికెట్లపై ప్రత్యేక రాయితీని ప్రకటించింది. 'పేడే సేల్' పేరుతో ప్రకటించిన ఈ ఆఫర్ కింద టికెట్లపై 15 శాతం వరకు తగ్గింపు ధరతో అందిస్తున్నది. ఈ ప్రత్యేక ఆఫర్ ఆగస్టు 1 వరకు బుకింగ్ చేసుకున్న వారికి మాత్రమే వర్తించనున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు మార్చి 31, 2026 లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చునని తెలిపింది.%షషఒ.ఖఱతీఱఅసఱఖవఞజూతీవంం.ఒశీఎ%, మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది. దీంతోపాటు బ్యాగేజీపై కూడా డిస్కౌంట్ కల్పిస్తున్నది. అదనంగా తీసుకుపోయే 15 కిలోల సరుకునకు రూ.1,000, అంతర్జాతీయ రూట్‌లో 20 కిలోల బ్యాగేజీకి రూ.1,300 తగ్గిస్తున్నట్టు వెల్లడించింది

# కైనెటిక్ ఎలక్ట్రిక్ స్కూటర్లు

**రెండు వేరియంట్లలో మార్కెట్‌కు పరిచయం**

**డీఎక్స్ ధర రూ.1,11,499**

దేశీయ ద్విచక్ర వాహన విపణిలోకి కైనెటిక్ మళ్లీ వచ్చింది. ఒకప్పుడు భారతీయ టూవీలర్ మార్కెట్‌లో సత్తా చాటిన కైనెటిక్ స్కూటర్లు.. ఆ తర్వాతి కాలంలో కనుమరుగైపోయాయి. దేశీయ ద్విచక్ర వాహన విపణిలోకి కైనెటిక్ మళ్లీ వచ్చింది. ఒకప్పుడు భారతీయ టూవీలర్ మార్కెట్‌లో సత్తా చాటిన కైనెటిక్ స్కూటర్లు.. ఆ తర్వాతి కాలంలో కనుమరుగైపోయాయి. అయితే ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త అవతారంలో కంపెనీ రీ-ఎంట్రీ ఇచ్చింది. సోమవారం తమ ఐకానిక్ మాడల్ డీఎక్స్ పేరిటే డీఎక్స్, డీఎక్స్ ప్లస్ అనే రెండు విద్యుత్తు ఆధారిత స్కూటర్లను పరిచయం చేసింది. ఆకర్షణీయ ఫీచర్లతో వీటిని తీసుకురాగా, వచ్చే మూడేండ్లలో అమ్మకాలపరంగా మార్కెట్‌లోని ప్రధాన సంస్థల్లో ఒకటిగా ఉంటామన్న ఆశాభావాన్ని కైనెటిక్ ఇంజినీరింగ్ ఈ సందర్భంగా వ్యక్తం చేసింది.అలాగే రాబోయే 18 నెలల్లో రూ.177 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు కంపెనీ వైస్ చైర్మన్, ఎండీ అజింక్య ఫిరోదియా తెలిపారు. దశలవారీగా నెట్‌వర్క్‌ను, ఉత్పత్తిని పెంచుతామన్న ఆయన 3-4 ఏండ్లలో దేశవ్యాప్తంగా సుమారు 300 డీలర్‌షిప్‌లను అందుబాటులోకి తెస్తామని, 1.5 లక్షల యూనిట్ల అమ్మకాలను సాధిస్తామన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఇక 2026 ఆగస్టుకల్లా దాదాపు 40వేల యూనిట్లను ఉత్పత్తి చేసే యోచనలో ఉన్నట్టు చెప్పారు. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌కూ విస్తరించే యోచనలో ఉన్నట్టు వివరించారు. కాగా, పుణెకు చెందిన ఈ సంస్థ 1984 నుంచి 1998 వరకు డీఎక్స్ పేరుతో స్కూటర్లను



విక్రయించిన విషయం తెలిసిందే

# పోషకాలకు దెబ్బ!



వాతావరణంలో పెరుగుతున్న వేడి, గాలిలో అధికం అవుతున్న కార్బన్ డయాక్సైడ్‌లు పంట పెరుగుదలనే కాదు అందులోని పోషకాలనూ దెబ్బతీస్తున్నాయని ఇటీవల ఓ పరిశోధన వెల్లడించింది. వాతావరణంలో పెరుగుతున్న వేడి, గాలిలో అధికం అవుతున్న కార్బన్ డయాక్సైడ్‌లు పంట పెరుగుదలనే కాదు అందులోని పోషకాలనూ దెబ్బతీస్తున్నాయని ఇటీవల ఓ పరిశోధన వెల్లడించింది. అందులోనూ ముఖ్యంగా ఆకుకూరల్లో ఇది అధికం అని లండన్ లివర్‌పూల్ జాన్ మూర్స్ యూనివర్సిటీకి చెందిన అధ్యయనంలో తేలింది. ఇందుకోసం పంటల్ని విశ్వవిద్యాలయ పరిసరాల్లోనే నియంతృత వాతావరణంలో పెంచారు.బ్రిటన్‌లో రానున్న రోజుల్లో అంచనా వేసిన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉష్ణోగ్రత, కార్బన్ డయాక్సైడ్‌లు ఉండేలా ఏర్పాటు చేశారు. ఆ రకంగా పండిన పంటల్లో ఎలాంటి పోషకాలు ఉంటాయన్నది హై పర్ఫామెన్స్ లిక్విడ్ క్రొమెటోగ్రఫీలాంటి అత్యంత సునిశిత పద్ధతుల్ని వాడి తెలుసుకున్నారు.పరిశోధనలో భాగంగా పాలకూర, అరుగుల ఆకు, కాలేలాంటి ఆకుకూరల్ని ప్రధానంగా పండించారు. వీటిలోని విటమిన్లు, మినరళ్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటి ఆక్సిడెంట్లలాంటి వాటిని పరిశీలించారు. ఈ నివేదిక ప్రకారం కిరణ జన్య సంయోగ క్రియ మొదలు పెరుగుదల, పోషకాల నిల్వ లాంటి అన్ని విషయాల్లోనూ పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం ఎక్కువగానే ఉన్నట్టు తేలింది.ఈ వాతావరణంలో మొక్కలు త్వరగా, పెద్దగా పెరుగుతున్నాయి. కానీ కొద్దికాలం గడిచేలోపే వాటిలోని యాంటి ఆక్సిడెంట్లు, క్యాల్షియంలాంటి అత్యవసర పోషకాలు సన్నగిల్లుతున్నాయి. కాబట్టి మునుముందు మనకు ఆహారం ద్వారా అందే పోషకాల స్థాయి మీదా భూతాపం ప్రభావాన్ని తప్పక పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నమాట


# భారత స్టాక్ మార్కెట్ ర్యాలీ వరుస నష్టాలకు బ్రేక్

**కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్న బెంచ్‌మార్క్ సూచీలు**

**446.93 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**

**140.20 పాయింట్లు పెరిగిన నిఫ్టీ**

భారత స్టాక్ మార్కెట్ గణనీయమైన లాభాలతో ముగిసింది. గత పలు సెషన్లుగా కొనసాగిన నష్టాలకు బ్రేక్ వేస్తూ, కొనుగోళ్ల మద్దతుతో బెంచ్‌మార్క్ సూచీలు పుంజుకున్నాయి.సెన్సెక్స్ 446.93 పాయింట్లు పెరిగి 81,337.95 వద్ద ముగిసింది. ఉదయం 80,620.25 వద్ద నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, భారీ వెయిటేజ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడేలో 81,429.88 గరిష్టాన్ని తాకింది. నిఫ్టీ 140.20 పాయింట్లు (0.57 శాతం) లాభపడి 24,821.10 వద్ద స్థిరపడింది.అమెరికా-భారత్ వాణిజ్య చర్చలపై కొనసాగుతున్న అనిశ్చితుల మధ్య దేశీయ ఈక్విటీ మార్కెట్ ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సానుకూలంగా కోలుకుంది. దాదాపు అన్ని రంగాలు లాభాలతో ముగియగా, ముఖ్యంగా మెటల్, ఫార్మా, రియల్టీ రంగాలు గణనీయమైన లాభాలను ఆర్జించాయి. అయితే, బలహీనమైన త్రైమాసిక ఫలితాల కారణంగా ఐటీ, ఫైనాన్షియల్స్, ఎఫ్‌ఎంసీజీ రంగాలు వెనుకబడ్డాయి.అమెరికా ఫెడ్ పాలసీ నిర్ణయాలు, ఆగస్టు 1న పరస్పర సుంకాల గడువుతో సహా కీలక అంతర్జాతీయ పరిణామాలకు ముందు పెట్టుబడిదారుల సెంటిమెంట్ అప్రమత్తంగా ఉందని విశ్లేషకులు తెలిపారు.ఎల్ అండ్ టీ, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, మారుతీ సుజుకి, భారతీ ఎయిర్ టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్



ఉన్నాయి. నష్టపోయిన వాటిలో... టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ ప్రధానంగా ఉన్నాయి.విస్తృత మార్కెట్లో కూడా సానుకూల కదలిక కనిపించింది. నిఫ్టీ నెక్ట్స్ 50 610 పాయింట్లు (0.91 శాతం), నిఫ్టీ 100 158 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 465 పాయింట్లు (0.81 శాతం), నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 186.70 పాయింట్లు (ఒక శాతానికి పైగా) లాభపడ్డాయి.మెజారిటీ సెక్టోరల్ ఇండెక్స్‌లు లాభాలతో ముగిశాయి. నిఫ్టీ బ్యాంక్ 137 పాయింట్లు, నిఫ్టీ ఫిన్ సర్వీసెస్ 85 పాయింట్లకు పైగా, నిఫ్టీ ఆటో 195 పాయింట్లు పెరిగాయి.అయితే, రూపాయి బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే 0.14 పాయింట్లు తగ్గి 86.80 వద్ద ముగిసింది, ఇది 0.16 శాతం క్షీణత. డాలర్ ఇండెక్స్ 99 మార్కుకు చేరుకోవడంతో దేశీయ మార్కెట్లలోని లాభాలు తేలిపోయాయి.

# డోన్ట్ వేస్ట్ గోల్డెన్ అవర్ 'గోల్డెన్ అవర్'..



సమయం. ఎవరైనా ఒక వ్యక్తి ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు, గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ లాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు ఒక నిర్ణీత సమయంలో సదరు రోగులను దవాఖానకు తరలించి, సరైన చికిత్స అందించే సమయాన్నే వైద్య పరిభాషలో గోల్డన్ అవర్‌గా వరిగణిస్తారు. 'గోల్డెన్ అవర్'.. వైద్యపరిభాషలో ఈ పదానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే ఇది మనుషుల ప్రాణాలతో ముడిపడిన

వైద్యపరిభాషలో ఈ పదానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే ఇది మనుషుల ప్రాణాలతో ముడిపడిన విలువైన విలువైన సమయం. ఎవరైనా ఒక వ్యక్తి ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు, గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ లాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు ఒక నిర్ణీత సమయంలో సదరు రోగులను దవాఖానకు తరలించి, సరైన చికిత్స అందించే సమయాన్నే వైద్య పరిభాషలో గోల్డన్ అవర్‌గా పరిగణిస్తారు. రోగి కార్డియాక్‌అరెస్ట్ లాంటి సమస్యలకు గురై, జీవన్మరణంతో పోరాటం చేస్తున్న సమయంలో ప్రతి సెకనూ అత్యంత విలువైనదే! బాధితులకు అవి నిజంగానే అమృత ఘడియలు అని చెప్పవచ్చు. అసలు ఈ గోల్డెన్ అవర్ అని ఏ సమయాన్ని అంటారు?, ఎలాంటి అనారోగ్య సమస్యలకు లేదా ప్రమాదాలకు ఈ గోల్డెన్ అవర్ వర్తిస్తుంది? ఈ గోల్డెన్ అవర్‌లో ఎలాంటి రోగాలు, ఎలాంటి ప్రమాదాలకు గురైన బాధితులకు చికిత్స అందించవచ్చు? ఏయే చికిత్సలు చేయవచ్చు? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.'జీవితం.. క్షణ భంగురం' అంటారు పెద్దలు. అవును, ఏదైనా ఆపద తలెత్తినప్పుడు ఆ ఒక్క క్షణమే మనిషి ప్రాణాలను నిలబెడుతుంది. ఆ ఒక్క క్షణం ఆలస్యంతోనే%౨% మనిషి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. 'కాస్త ముందుగా తెచ్చి ఉంటే బతికించేవాళ్లం' అని వైద్యులు చెప్పే సన్నివేశాలు ఎన్నో సినిమాల్లో మనం చూశాం. కాలం ఎంత విలువైనదో ఇలాంటి సందర్భాల్లోనే తకూడా వృథా చేయకూడదు. సత్వర చికిత్స అందించగలిగితే ఒక మనిషి ప్రాణాన్నే కాదు.. ఆ వ్యక్తి కుటుంబాన్ని కాపాడినట్టు అవుతుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 01 - 08 - 2025



## ఆ విషయంలో మేము పాస్ అయ్యాం : నాగవంశీ

'ఈమధ్య కాలంలో సినిమాలకు ఓపెనింగ్స్ రాబట్టడం పెద్ద ఛాలెంజ్ అయిపోయింది. ఆ పరంగా చూస్తే మేము(కింగ్‌డమ్) పాస్ అయ్యాం. బుకింగ్స్ బాగున్నాయి. మంచి వసూళ్లతో సినిమా ఘన విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను'అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్ కీలక పాత్ర పోషించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నాగ వంశీ మాట్లాడుతూ.. 'ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం కాదు. గౌతమ్ తిన్ననూరి శైలి ఎమోషన్స్ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే అంశాలతో తెరకెక్కిన గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది. ఈ సినిమా కోసం సెట్స్ వేయలేదు. ఎక్కువ భాగం రియల్ లొకేషన్స్ లో షూట్ చేశాం. మా టీమ్ పడిన కష్టం మీకు తెర మీద కనిపిస్తుంది." అన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు 'కింగ్‌డమ్' ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది." అన్నారు. 'విజయ్ లాంటి నటుడితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని భాగ్యశ్రీ బోర్సే అన్నారు.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్..



## హీరో, దర్శకుడు నన్ను ట్రై చేశారు..
### నిత్యా మీనన్ షాకింగ్ కామెంట్స్



మల్టీటాలెంటడ్ యాక్టర్స్‌లో నిత్యా మీనన్ ఒకరు. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో సినిమాల స్పీడ్ తగ్గించింది. స్లో అండ్ స్టడీగా సినిమాలు చేసుకుంటూ వెళుతుంది. 'అలా మొదలైంది' నుంచి 'భీమ్లా నాయక్' వరకూ విభిన్న పాత్రలతో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్‌గా తమిళ స్టార్ విజయ్ సేతుపతితో కలిసి సార్ మేడమ్ అనే చిత్రం చేసింది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది. నిత్యా మీనన్, విజయ్ సేతుపతి జంటగా నటించిన సార్ మేడమ్ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదల కాబోతోంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో, సత్య జ్యోతి ఫిల్మ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఆగస్టు 1న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నిత్యా మీనన్ పాల్గొంది. ఈ సందర్భంగా పెళ్లిపై ఆమెకు ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా నన్ను విజయ్ సేతుపతి గారు, దర్శకుడు పాండిరాజ్ గారు చాలా ట్రై చేశారు" అని నవ్వుతూ చెప్పింది. అయితే ఇది కొంచెం డబుల్ మీనింగ్‌గా అనిపించడంతో వెంటనే విజయ్ సేతుపతి జోక్యం చేసుకొని.."సరిగ్గా చెప్పు.. వేరే అర్థాలు వస్తాయి!" అని అన్నారు. దీనిపై వెంటనే నిత్యా క్లారిటీ ఇచ్చింది. "అయ్యో, నేను అలా అనలేదు! పెళ్లి విషయంలో వాళ్లు నన్ను మోటివేట్ చేస్తూ ఉండేవాళు అని చెప్పాలనుకున్నాను" అని వివరణ ఇచ్చింది. ఈ సంఘటనతో అక్కడున్నవారంతా తెగ నవ్వేశారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది నిత్యా మీనన్ ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పలు హిట్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఆమె 6 భాషల్లో మాట్లాడగలదనే టాక్ కూడా ఉంది. విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ ఇద్దరికీ తెలుగు ప్రేక్షకుల్లో భారీ ఫాలోయింగ్ ఉంది. అందుకే 'సార్ మేడమ్' సినిమా తెలుగులో కూడా మంచి రెస్పాన్స్ పొందే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

## విజయ్ దేవరకొండతో మరోసారి రష్మిక?



టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. కింగ్‌డమ్ సినిమాతో విజయ్ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక విషయానికి వస్తే.. ప్రస్తుతం మైసా అనే చిత్రంలో నటిస్తుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332